
సోమవారం 15 జూన్ 2026
https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



## వెలిగొండ నిర్వాసితులకు శుభవార్త

- వివరాలు 2 లో..





# సింగపూర్‌కు సీఎం చంద్రబాబు

- ఘనస్వాగతం పలికిన తెలుగు కుటుంబాలు
- నేటి నుంచి రెండురోజుల పాటు పర్యటన
- ప్రధాని, మంత్రులు పారిశ్రామికవేత్తలతో భేటీలు

రెండురోజుల పర్యటనలో భాగంగా ఆదివారం సింగపూర్ చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు అక్కడి తెలుగు ప్రజలు, ఎన్‌ఆర్‌ఐలు ఘన స్వాగతం పలికారు. తమ కుటుంబసభ్యులతో కలిసి పెద్దఎత్తున తరలివచ్చిన తెలుగు కుటుంబాలు తమ అభిమానాన్ని చాటుకున్నాయి. సీఎం చంద్రబాబు అందరినీ ఆప్యా యంగా పలకరిస్తూ వారితో ఫొటోలు దిగారు. సింగపూర్‌కు చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు బృందం సోమ, మంగళ వారాల్లో వివిధ కంపెనీల ప్రతినిధులతో భేటీ అవుతారు. సింగ పూర్ ప్రధాని, మంత్రులతోనూ చర్చించనున్నారు. పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా సమావేశాలు జరగనున్నాయి. సింగపూర్ పర్యటనకు కుటుంబసమేతంగా తరలివచ్చి తనకు, తన బృందా నికి స్వాగతం పలికిన తెలుగు కుటుంబాల ప్రేమాభిమానాలు మరువలేనని, వారి ఆదరణకు కృతజ్ఞుడినంటూ సీఎం చంద్రబా బు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.



## సారీ బ్రో.. అమరావతి అన్‌స్టాపబుల్!

- పనులు అస్సలు ఆగలేదుగా...
- రాజధాని ప్రాంతంలో నిర్మాణాలపై మంత్రి నారా లోకేష్ వీడియో పోస్ట్

2



వర్షం పడితే అమరావతి మునిగిపోయింది.. నిర్మాణాలు ఆగిపోయాయని విషప్రచారం చేసే గొడ్డలి పార్టీకి రాజధానిలో జరిగే పనులపై వీడియో ద్వారా కౌంటర్ ఇచ్చారు. వర్షాలు కురుస్తున్నప్పటికీ రాజధాని ప్రాంతంలో నిరంతరాయంగా నిర్మాణ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఐకానిక్ టవర్ల పనులు, అసెంబ్లీ, హైకోర్టు, రిజర్వాయర్లు, మినిస్టర్ బంగ్లాలు, రోడ్లు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ టవర్లు, ఎన్జీవో టవర్లు, జీవో టవర్స్, సెక్రటరీ బంగ్లాలు, ఎల్‌పీఎస్ ప్లాట్ల పనులు, గ్రూప్ డీ టవర్స్, హ్యాపీనెక్స్, జీవోడీ టవర్స్ ఏ పనులు ఆగలేదంటూ పనులకు సంబంధించి వీడియోను ఎక్స్ వేదికగా షేర్ చేశారు. అమరావతి గురించి అసత్య ప్రచారాలు, విషప్రచారం మానుకో వాలని హితవు పలికారు.

## కృష్ణానదిలో పడవ బోల్తాపై విచారణకు ఆదేశం

- ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష
- మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా

పల్నాడు జిల్లా కోనూరు వద్ద కృష్ణానదిలో పడవ బోల్తాపడి నలుగురు మృతిచెందిన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు. సింగపూర్ పర్యటనలో ఉన్న ఆయన ఈ ఘటనపై పల్నాడు జిల్లా కలెక్టర్ సహా ఉన్నతాధికారులతో ఫోన్‌లో సమీక్షించారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషి యాను ప్రకటించారు. ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని ఆదేశించారు.

2



## ప్రకాశం బ్యారేజీకి వరద నీరు

- నాలుగు గేట్లు ఎత్తిన జలవనరుల అధికారులు
- మరో 3,4 రోజులు కొనసాగే అవకాశం

విజయవాడ(చైతన్యరథం): మున్నేరు పరివాహక ప్రాంతాల్లో వర్షాలు పడుతుండటంతో విజయవాడ ప్రకాశం బ్యారేజీకి భారీ గా వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో జలవనరులశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. ఆదివారం ఉదయం ప్రకాశం బ్యారేజీ నుంచి నాలుగు గేట్లను అడుగు మేర ఎత్తి 2,900 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. బందరు, రైవస్ కాలువలకు 2,11 క్యూసెక్కులు వదులుతున్నారు. కాగా నదీ పరివాహక ప్రాంతాల్లోని ఇసుక రీచ్‌లలో పనిచేసే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఈఈ, రివర్ కన్సర్వేటర్ ఆర్.రవికిరణ్ సూచించారు. నీటి ప్రవాహం, కృష్ణా డెల్టా కాలువలకు నీటి వినియోగాన్ని బట్టి నీటి విడుదల మారుతుందని తెలిపారు. కృష్ణా నదికి 3, 4 రోజులు వరద ప్రవాహం కొనసాగుతుందని అంచనా వేస్తున్నారు.



## పేటీఎంలు దొరికేశారు!




- మెగా డీఎస్సీపై గొడ్డలిపార్టీ మరో ఫేక్
- కమ్మ కులానికే మొత్తం పోస్టులంటూ ప్రచారం
- స్పోర్ట్స్ కోటాలో మొత్తం 372 మంది ఎంపికైతే అందులో ఓసీలు 12% మందికి 42 పోస్టులే
- అందులో కమ్మ కులానికి చెందిన వారు 9 మందే

4

చైతన్యరథం




# అమరావతి అన్‌స్టాపబుల్



- పనులు అస్సలు ఆగలేదుగా...
- రాజధాని ప్రాంతంలో నిర్మాణాలపై
- మంత్రి నారా లోకేష్ వీడియో పోస్ట్



అమరావతి(చైతన్యరథం): 'సారీ బ్రో' వర్షం పడితే అమరావతి మునిగిందంటూ విషప్రచారం చేసే గొడ్డలి పార్టీకి ఈ వీడియో అంకితం. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, ఎలాంటి బ్రేకులు పడే పరిస్థితి లేదని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. వర్షాలు కురుస్తు న్నప్పటికీ రాజధాని ప్రాంతంలో నిరంతరాయంగా నిర్మాణ కార్య కలాపాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఐకానిక్ టవర్ల పనులు, అసెంబ్లీ, హైకోర్టు, రిజర్వాయర్లు, మినిస్టర్ బంగ్లాలు, రోడ్లు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ టవర్లు, ఎన్జీవో టవర్లు, జీవో టవర్స్, సెక్రటరీ బంగ్లాలు, ఎల్‌పీఎస్ ప్లాట్ల పనులు, గ్రూప్ డీ టవర్స్, హ్యాపీనెక్ట్స్, జీవోడీ టవర్స్ ఏ పనులు ఆగలేదంటూ సంబంధిత ప్రాంతంలో జరుగుతున్న పనులకు సంబంధించి వీడియోను ఎక్స్ వేదికగా షేర్ చేశారు. అమరావతి పనులు ప్రస్తుతం టాప్ గేర్‌లో సాగుతున్నాయని తెలిపారు. రాజధాని అభివృద్ధి విషయంలో ప్రభుత్వం ఎక్కడా వెనకడుగు వేయట్లేదని స్పష్టం చేశారు. వర్షాలు పడితే అమరావతి మునిగిపోయిందంటూ ప్రచారం చేసే వారికి ఈ వీడియో ఓ సమాధానమని వ్యాఖ్యానించారు. జోరుగా వానలోనూ నిర్మాణ పనులు కొనసాగుతున్న దృశ్యాలను ప్రజలకు చూపించేందుకే ఈ వీడియోను విడుదల చేసినట్లు తెలిపారు. ఇకనైనా అమరావతి గురించి అసత్య ప్రచారాలు, విషప్రచారం మానుకోవాలని హితవు పలికారు. రాజధాని నిర్మాణంలో ఇకపై పాజ్ అనే మాటకు చోటు లేదని మంత్రి స్పష్టం చేశారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రపంచస్థాయి రాజధానిగా తీర్చి దిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. నిర్మాణ పనుల వేగం మరింత పెరిగిందని, ఇది నవ్యాంధ్ర భవిష్యత్తుకు బలమైన పునాదవుతుందని ధీమా వ్యక్తం చేశారు. 'స్పీడ్ పెంచిన అమరావతి.. నవ్యాంధ్ర భవిష్యత్తుకు అసలైన గ్యారంటీ' అని మంత్రి లోకేష్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.



## కృష్ణానదిలో పడవ బోల్తాపై
# విచారణకు ఆదేశం



- ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష
- మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా

అమరావతి(చైతన్యరథం): పల్నాడు జిల్లా కోనూరు వద్ద కృష్ణానదిలో ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో పడవబోల్తాపడి నలుగురు మృతి చెందారు. నదిలో ఇసుక దిబ్బను గుద్దుకుని బోటు బోల్తా పడింది. మృతులను గంధం సంధ్య (9), గంధం సైనీ(10), బత్తుల కార్తీక్(12), కొనత చైతన్య(28) లుగా గుర్తించారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. సింగపూర్ పర్యటనలో ఉన్న ఆయన ఈ ఘటనపై పల్నాడుజిల్లా కలెక్టర్ సహా ఉన్నతాధి కారులతో ఫోన్‌లో సమీక్షించారు. పడవ బోల్తా ప్రమాదంలో మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియాను ప్రకటించారు. తక్షణం మృతుల కుటుంబాలకు ఈ మొత్తాన్ని అందించాలని జిల్లాకలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఈ ఘటనపై రెవెన్యూ, పోలీసు, ఇరిగేషన్ అధికారుల బృందంతో పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని ఆదేశించారు. పూర్తిస్థాయి నివేదిక సమర్పించటంతో పాటు తదుపరి ఈతరహా ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈఘటనపై తదుపరి చర్యల కోసం విపత్తు నిర్వహణ సంస్థ ప్రఖర్‌జైన్, సమాచార పౌరసంబంధాల విభాగం డైరెక్టర్ విశ్వ నాథ్, జిల్లా కలెక్టర్లకు బాధ్యతలు అప్పగించారు. కాగా ప్రమాదంలో నలుగురు మృతిచెందగా మిగిలిన ఆరుగురు వ్యక్తులు సురక్షితంగా ఉన్నట్టు ముఖ్యమంత్రికి ఉన్నతాధికారులు తెలియజేశారు. నది నుంచి మృతదేహాలను ఏరియా ఆస్పత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగిస్తామని వివరించారు.

# వెలిగొండ నిర్వాసితులకు శుభవార్త

- ప్రస్తుత ఏడాది బడ్జెట్‌లో రూ.906 కోట్లు
- పరిహారం, పునరావాస చర్యలకు కేటాయింపు
- ప్రాజెక్టు సాకారానికి మరో ముందడుగు
- త్వరలో నిర్వాసితులకు అందజేసే అవకాశం

ఒంగోలు(చైతన్యరథం): వెలిగొండ ప్రాజెక్టుకు సంబంధించి మరో అడుగు ముందుకు పడింది. ఇప్పటివరకు హామీలు తప్ప ఆర్థికపరంగా బడ్జెట్‌లో కేటాయింపులు లేక ఆందోళన చెందు తున్న నిర్వాసితులకు రాష్ట్రప్రభుత్వం శుభవార్త చెప్పింది. ప్రాజెక్టు నిర్వాసితుల పరిహారం, పునరావాస చర్యలకు సంబంధించి ప్రస్తుత ఏడాది బడ్జెట్‌లో మరో రూ.906 కోట్లు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. నిర్వాసితులకు త్వరలో ఆ నిధులు అందనున్నాయి. ఈ ఏడాది నీరు ఇవ్వాలన్న సంకల్పంతో ప్రభుత్వం ఉంది. దీంతో పునరావాసంపైనా దృష్టి సారించింది. గతంలో గుర్తించిన 7,321 నిర్వాసిత కుటుంబాల్లో ప్యాకేజీ పొందిన 96 కుటుంబాలు పోను మిగతా 7,225 కుటుంబాల వారికి ప్యాకేజీ, అలాగే పునరావాస కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పన, అందుకు అవసరమైన భూసేకరణ కోసం సుమారు రూ.1,025 కోట్లు అవసరమని అధికారులు అంచనా వేశారు. ప్రస్తుత ఏడాది (2026-27) బడ్జెట్‌లో వెలిగొండకు కేటాయించిన రూ.532 కోట్లలో పునరావాస చర్యల కింద కేవలం రూ.80 కోట్లు మాత్రమే చూపారు. మిగిలిన నిధులు జరుగుతున్న పనులకే సరిపోయే అవకాశం లేదు. ఈనేపథ్యంలో రానున్న ఆగస్టులో రిజర్వాయర్‌కు నీరు ఇచ్చేందుకు నిర్వాసితుల పునరావాసం అత్యవసర మని మంత్రి నిమ్మల రామానాయుడు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. గత నెలలో నిర్వహించిన సమీక్షలో నిర్వాసితులకు అవసరమైన నిధులను ఈ బడ్జెట్ కేటాయింపులలో చేర్చాలని ఉన్నతస్థాయి అధికారులను సీఎం ఆదేశించారు. తదనుగుణంగా ఈ ఏడాది బడ్జెట్‌లోనే పునరావాస చెల్లింపుల కోసం మరో సుమారు రూ.906 కోట్లు కేటాయిస్తూ ప్రత్యేక ఉత్తర్వులు తాజాగా విడు దలయ్యాయి. త్వరలో వాటిని నిర్వాసితులకు అందజేయనున్నారు.







# సింగపూర్‌లో చంద్రబాబుకు గ్రాండ్ వెల్‌కమ్



రెండురోజుల పర్యటనలో భాగంగా సింగపూర్ చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకి అక్కడి తెలుగు ప్రజలు, ఎన్‌ఆర్‌ఐలు ఘన స్వాగతం పలికారు. తెలుగు కుటుంబాలు పెద్దఎత్తున తరలివచ్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. హారతులిచ్చి స్వాగతం పలికారు. వారిని చంద్రబాబు ఆప్యాయంగా పలకరిస్తూ వారితో ఫొటోలు దిగారు.















చైతన్యరథం

## డబుల్ ఇంజిన్ సర్కార్‌తో

# అభివృద్ధిలో పరుగులు

- ఉత్తరాంధ్ర అభివృద్ధికి సీఎం ప్రత్యేక ప్రణాళిక
- గజపతినగరంలో 10వేల ఉద్యోగాల భర్తీ లక్ష్యం
- రెండేళ్ల ప్రజాపాలన విజయోత్సవం సంతోషం
- దశాబ్దాలనుండి రోడ్డు లేని కొత్తపాలెం
- జె గుమడం గ్రామాలలో రోడ్లు ప్రారంభం
- కూటమి నేతల ఆధ్వర్యంలో విజయోత్సవం
- యువగళం హామీల పరిష్కారానికి మంత్రి లోకేష్ కృషి
- వెల్లడించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్



బొండపల్లి (చైతన్య రథం): కూటమి ప్రభుత్వం రెండేళ్ల సమయంలో చేసిన అభివృద్ధిని వివరిస్తూ.. చేపట్టిన రెండేళ్ల ప్రజాపాలన విజయోత్సవ సభా సమావేశంలో పాల్గొనడం సంతోషంగా ఉందని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల మంత్రి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం బొండపల్లి మండలం జె గుమడం గ్రామంలో విజయోత్సవ సభా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి రూ.2 కోట్ల 34 లక్షలతో నిర్మించిన కొత్తపాలెం-జీడిపాలెం రోడ్డు, 50 లక్షలతో నిర్మించిన జె గుమడం రోడ్డు ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. దశాబ్దాల కాలం నుంచి రోడ్లు లేని గ్రామాలకు రోడ్డు నిర్మాణంతో మంత్రికి జేజేలు పలుకుతూ, తీన్మార్ వాయిద్యాలతో, మహిళలు మంగళహారతులు పడుతూ స్వాగతం పలికారు. సభా ప్రాంగణానికి మంత్రి సైకిల్‌పై వచ్చారు. సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అభివృద్ధి కార్యక్రమాల ఫోటో ప్రదర్శన, ప్రకృతి వ్యవసాయ పంటల ప్రదర్శన, నవధాన్యాల సాగు ప్రదర్శన, అంగన్వాడి చిన్నారులకు అందించే పోషకాహారాల ప్రదర్శన, వైద్య సిబ్బంది ప్రదర్శనతో పాటు ప్రముఖ కళాకారుడు జానకి రాము రేలారే రేలారే జానపద గేయాల ప్రదర్శన ప్రజలను విశేషంగా అలరించింది. ఈ సందర్భంగా లబ్ధిదారులను శాలువాలతో మంత్రి కొండపల్లి సత్కరించారు. ఐదు మండలాల పార్టీ అధ్యక్షులు మండలాలకు ప్రభుత్వం నుంచి వచ్చిన అభివృద్ధి కార్యక్రమాల నిధులను తెలియపరిచారు. గంట్యాడ మండలం తరపున పార్టీ అధ్యక్షులు భాస్కర నాయుడు ఆధ్వర్యంలో భారీ గజమాలతో మంత్రి కొండపల్లిని సత్కరించి నాగలి బహుకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేంద్రంలో ప్రధాని మోడీ నాయకత్వంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం డబల్ ఇంజిన్‌తో ఏపీ అభివృద్ధిలో దూసుకుపోతోందన్నారు. రెండు సంవత్సరాల కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధితో ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రాన్ని విడగొట్టి కాంగ్రెస్ చేసిన నష్టంతో పాటు వైసీపీకి ఒక్క ఛాన్స్‌తో రెండింతల నష్టం జరిగిందని, వైసీపీ 10 లక్షల కోట్ల రూపాయల అప్పుల భారాన్ని ఆంధ్ర ప్రజలపై మోపిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులు, ప్రజాప్రతినిధులు ప్రతినిత్యం ప్రజల్లో ఉండాలని, సంక్షేమ పథకాల అమలు తీరును పర్యవేక్షించాలని, ప్రజాదర్బార్ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారన్నారు.

### వైసీపీ ఐదేళ్లలో ఆంధ్రాకు చేసింది సున్నా

"వైసీపీ చేయాల్సింది రెండేళ్ల వెన్నుపోటు కార్యక్రమం కాదు. ఐదేళ్లలో ఆంధ్రాకు చేసింది శూన్యం" అన్న కార్యక్రమం నిర్వహించాలని ఎద్దేవా చేశారు. యువగళం కార్యక్రమంలో వచ్చిన ప్రతి సమస్యను మంత్రి లోకేష్ సారధ్యంలో పరిష్కారానికి కృషి చేస్తున్నారని, ప్రధానమంత్రి మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమన్వయంతో ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపడం, అనకాపల్లిలో నూతన స్టీల్ ప్లాంట్ నిర్మాణం, భోగాపురం ఎయిర్‌పోర్ట్ సాధన, వైజాగ్‌లో గూగుల్ వంటి సంస్థలను కేంద్రం సహకారంతో తీసుకురావడం జరిగిందన్నారు. విజయనగరం జిల్లాలో రిలయన్స్ డేటా సెంటర్‌తో పాటు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్, జీడి గింజల ఇండస్ట్రీ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం ఈ ప్రాంతంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఉన్న మక్కువ తెలియజేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో గజపతినగరంలో పదివేల ఉద్యోగాల కోసం ప్రణాళిక సిద్ధం చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు.

### వైసీపీ ప్రభుత్వంలో ఆస్తులు దోచుకుంటారన్న భయంతో జనం

పార్టీ జిల్లా అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ప్రజల ఇళ్లు, ఆస్తులు దోచుకుంటారని భయంతో ఉండేవారని, భావితరాల భవిష్యత్తు కోసం కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్డి పావని మాట్లాడుతూ దేశ ప్రజల సహకారంతో మోడీ సర్కార్ 12 సంవత్సరాలు పూర్తి చేసుకుని రికార్డు సాధిస్తే, ఆంధ్ర రాష్ట్ర ప్రజల సహకారంతో కూటమి ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకోవడం గర్వంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి సహకరిస్తూ అనేక పథకాలను అందించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ ముద్రాపు సురేష్ మాట్లాడుతూ విధ్వంస పాలనకు చరమగీతం పాడి మంచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. వైసీపీ ప్రభుత్వం టీచర్లను వైన్ షాపుల దగ్గర కాపలా పెడితే, డీఎస్సీ ద్వారా అదే ఉపాధ్యాయులకు భవిష్యత్తు అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదన్నారు.

జిల్లా బీజేపీ అధ్యక్షులు రాజేష్ వర్మ మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రజా సేవకుడిగా పనిచేస్తుంటే, నియోజకవర్గంలో కొండపల్లి శ్రీనివాస్ సేవకుడిగా పనిచేస్తున్నారని, అయోధ్య నిర్మాణంతోపాటు ఆపరేషన్ సింధూర్ వంటి కార్యక్రమాలను రూపొందించిన రూపకర్త ప్రధానమంత్రి మోడీ అన్నారు. టీడీపీ సీనియర్ నాయకులు మక్కువ శ్రీధర్ మాట్లాడుతూ ఇటీవల విడుదలైన పెద్ది సినిమాలో హీరో ఒక కుగ్రామానికి రోడ్డు కోసం పోరాడి హీరో అయితే, ప్రజలు అడిగిందే తడువుగా అటువంటి గ్రామాలకు రోడ్లు వేసి ఈప్రాంత హీరో పెద్ది కొండపల్లి శ్రీనివాస్ అని కొనియాడారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస్ పాణి అభివృద్ధి ప్రణాళికను, అభివృద్ధి వివరాలను సభా సమావేశంలో ప్రజలకు తెలియజేశారు. సమావేశానికి ముందు మంత్రి కొండపల్లి రైతులతో, మత్స్యకారులతో సమావేశమై సమస్యలను తెలుసుకున్నారు. నియోజకవర్గ ఇంచార్జి భగ్గు అర్చన, తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యురాలు గంట్యాడ శ్రీదేవి, ఏఎంసీ చైర్మన్ పీవీవీ గోపాలరాజు, టీడీపీ సీనియర్ నాయకులు కొండపల్లి కొండలరావు, మండల పార్టీ అధ్యక్షులు చప్ప చంద్రశేఖర్, రాపాక అచ్చంనాయుడు, కొండపల్లి భాస్కరనాయుడు, పోలిపర్తి స్వామినాయుడు, సొసైటీ చైర్మన్లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, మాజీ సర్పంచులు, కూటమి నాయకులు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# పేటీఎంలు దొరికేశారు!

- మెగా డీఎస్సీపై గొడ్డలిపార్టీ మరో ఫేక్
- కమ్మ కులానికే మొత్తం పోస్టులంటూ ప్రచారం
- తప్పుడు ఆరోపణలేనని ఫ్యాక్ట్ చెక్‌లో వెల్లడి

అమరావతి(చైతన్యరథం): డీఎస్సీపై 270 కేసులు వేశారు.. ప్రతి కేసు కోర్టు కొట్టేసింది.. పేపర్ లీక్ అన్నారు.. మెరిట్ లిస్టు ఇవ్వలేదన్నారు.. నవీన్ అనే వ్యక్తి గురించి చెప్పారు. స్పోర్ట్స్ కోటా వద్దు అన్నారు. మహిళా రిజర్వేషన్ వద్దు అన్నారు. దివ్యాంగులకు రిజర్వేషన్ వద్దు అన్నారు.. వీటన్నింటిపై విద్యాశాఖ అధికారుల వివరణతో గొడ్డలి పార్టీ తోక ముడిచింది. నేడు మళ్లీ మరో ఫేక్‌తో ఏకంగా కులాన్ని తీసుకొచ్చి రుద్దే ప్రయత్నం చేస్తున్నాడు. ఆకులానికే టీచర్ పోస్టులు అన్నీ ఇచ్చేశారని పేటీఎం బ్యాచ్‌తో ప్రచారం చేయిస్తూ అడ్డంగా దొరికిపోయారు. డీఎస్సీ స్పోర్ట్స్ కోటాలోఎంపికైన 372మందిలో ఓసీలు 12% మంది ఎంపికైతే కమ్మ కులానికి చెందిన వారు కేవలం 9 మంది మాత్రమే ఉన్నారు. అలాంటిది స్పోర్ట్స్ కోటా కింద 372 మందిని ఒకే కులం వారితో నింపేశారని ఫేక్ ప్రచారం చేయిస్తూ డీఎస్సీపై మరో కుట్రకు వైసీపీ తెరలేపింది. తన అనుకూల సోషల్ మీడియా, తన అనుకూల వ్యక్తుల ద్వారా కమ్మ కులానికి టీచర్ పోస్టులంటూ ప్రజలను, నిరుద్యోగ యువతను తప్పుదారిపట్టించే చేలా తప్పుడు విశ్లేషణలను జగన్‌రెడ్డి పేటీఎం బ్యాచ్ చేయి స్తోంది. 2014-19 మధ్య




కాలంలో కమ్మ కులానికి చెందిన డీఎస్పీలకే ప్రమోషన్లు అంటూ నాడు తప్పుడు ప్రచారం చేసింది. ఇప్పుడు డీఎస్సీ-2025 విషయంలో మళ్లీ అదే విధంగా తెర మీదకు తెస్తూ గొడ్డలి పార్టీ విషం చిమ్ముతోంది. డీఎస్సీపై గొడ్డలి పార్టీ ఆరోపణలకు గట్టిగా కౌంటర్లు ఇస్తుండటంతో దుష్ప్రచారానికి ఎప్పటికప్పుడూ కొత్తదారులు వెతుక్కుంటోంది. డీఎస్సీ-2025 నిర్వహణను అడ్డుకునేలా 241 కేసులు, ఆ తర్వాత పేపర్ లీక్ పేరుతో డ్రామాలు, ఫిజికల్ వెరిఫికేషన్‌కు పిలిచి ఉద్యోగాలు ఇవ్వలేదని - హారిజాంటల్ రిజర్వేషన్ల అంటూ మోసం చేశారంటూ రకరకాల ఆరోపణలు చేసింది. ప్రతి దానికీ కేస్ బై కేస్ వివరణలు, క్లారిటీ ఇవ్వడంతో దిక్కుతోచక స్పోర్ట్స్ కోటాపై ఆరోపణలకు గొడ్డలి బ్యాచ్ దిగింది. స్పోర్ట్స్ కోటాలోనూ ఎలాంటి అవతవకల్లేవని.. కావాలంటే నిరూపించుకోవాలని అధికారుల ఛాలెంజ్ చేసిన విషయం తెలిసిందే. తిరుపతిలో వైసీపీ నేతలు చర్చకు రాకుండా తోక ముడిచారు. ప్రతి అంశంపైనా క్లియర్ కట్ కౌంటర్లు ఇస్తోండటంతో డీఎస్సీ స్పోర్ట్స్ కోటా రిక్రూట్‌మెంట్‌లో కమ్మ కులానికి చెందిన వారికే టీచర్ పోస్టులు ఇచ్చారంటూ సరికొత్త దుష్ప్రచారానికి వైసీపీ తెరలేపి నేడు అడ్డంగా పేటీఎం బ్యాచ్ దొరికిపోయింది. స్పోర్ట్స్ కోటాలో మొత్తంగా 372 మంది అభ్యర్థులను ఎంపిక చేస్తే... ఓసీలకు కేవలం 42 టీచర్ పోస్టులు కేటాయించారని అధికారులు క్లారిటీ ఇచ్చారు. అందులో కమ్మ కులానికి కేవలం 9 టీచర్ పోస్టులు మాత్రమే ఇచ్చారని స్పష్టం చేశారు. ఓసీల్లో అందరికంటే ఎక్కువగా 16 మంది కాపులకు, 10 రెడ్లకు, 9 కమ్మ సామాజికవర్గానికి చెందిన వారికి టీచర్ పోస్టులు ఇచ్చారని అధికారులు తేల్చిచెప్పారు. వైశ్య, క్షత్రియ, బ్రాహ్మణులకు చెరో 2 టీచర్ పోస్టులు, మైనార్టీలకు 1 టీచర్ పోస్టు కేటాయించినట్లు లెక్కలతో ఫ్యాక్ట్ చెక్‌లో తేలింది.

### స్పోర్ట్స్ కోటా 372 పోస్టుల్లో ఎంపికలు

| | | |
|---|---|---|
| బీసీలు | : | 50% |
| ఎస్సీలు | : | 30% |
| ఎస్టీలు | : | 8% |
| ఓసీలు | : | 12% |

### ఓసీ వర్గానికి చెందిన స్పోర్ట్స్ కోటా అభ్యర్థులు

| | | |
|---|---|---|
| కమ్మ సామాజిక వర్గం | : | 9 మంది |
| కాపు సామాజిక వర్గం | : | 16 మంది |
| రెడ్డి సామాజిక వర్గం | : | 10 మంది |
| వైశ్యులు | : | 2 మంది |
| క్షత్రియులు | : | 2 మంది |
| బ్రాహ్మణులు | : | 2 మంది |
| ముస్లిం మైనారిటీ | : | 1 వ్యక్తి |

ఒకే సామాజిక వర్గానికి స్పోర్ట్స్ కోటా పోస్టులు కేటాయించారనే ప్రచారం పూర్తిగా అవాస్తవం.

# విద్యతోనే అన్ని రంగాల్లోనూ అందలం

- రాష్ట్ర బీసీ సంక్షేమ మంత్రి సవిత
- పేదల విద్యకు ప్రోత్సాహమివ్వాలన్నది నా తండ్రి ఎస్సార్సార్ ఆశయం
- ఆయన పేరు మీద ప్రతిభ పురస్కారాలు అందజేస్తున్నాం
- కూటమి రాకతో ప్రభుత్వ విద్యకు మహర్దశ
- ఎస్సార్సార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాల ప్రదానం
- 84 మంది విద్యార్థులకు రూ.36 లక్షల నగదు పురస్కారాలు
- టెన్త్‌లో 580 మార్కులు సాధించిన 26 మందికి రూ.25 వేలు
- ఇంటర్‌లో 950 మార్కులు సాధించిన 59 మందికి రూ.50 వేల ప్రోత్సాహకం




పెనుకొండ/శ్రీ సత్యసాయి (చైతన్య రథం): విద్యతోనే అన్ని రంగాల్లోనూ అందలానికి చేరుకోగలమని, సామాజిక, రాజకీయ గుర్తింపూ లభిస్తుందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత తెలిపారు. తన తండ్రి పేరు మీద ఏర్పాటు చేసిన ఎస్సార్సార్ ట్రస్ట్ ద్వారా పేదల విద్యకు ప్రోత్సహిస్తున్నామన్నారు. పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివి టెన్త్, ఇంటర్‌లో అత్యుత్తమ మార్కులు సాధించిన కురుబ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలను మంత్రి సవిత అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యతోనే అన్ని విధాలా గుర్తింపు లభించడమే కాకుండా పేదరికాన్ని సులభంగా అధిగమించవచ్చునన్నారు. తన తండ్రి, మాజీ మంత్రి ఎస్. రామచంద్రారెడ్డి పేరు మీద ఎస్సార్సార్ ట్రస్ట్ స్థాపించి విద్యలో రాణిస్తున్న పేద విద్యార్థులకు ప్రోత్సాహమిస్తున్నామన్నారు. ఏటా ప్రతిభ పురస్కారాలు అందజేస్తున్నామన్నారు. విద్యార్థులకు మార్కులే ముఖ్యం కాదని, నైతిక విలువలు ఎంతో అవసరమని స్పష్టం చేశారు. కురుబలు విద్యతో పాటు అన్ని రంగాల్లోనూ రాణించాలని మంత్రి సవిత ఆకాంక్షించారు.

**ప్రభుత్వ విద్యా సంస్థల్లో అత్యుత్తమ బోధన**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి విద్యా రంగం గాడిన పడిందని మంత్రి సవిత తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, గురుకులాల్లో ఆయా సబ్జెక్టుల్లో నిష్ణాతులతో అత్యుత్తమ బోధన అందిస్తున్నారన్నారు. సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనంతో కూడిన పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ఎందరు విద్యార్థులుంటే అందరికీ రూ.15 వేల చొప్పున అందజేస్తున్నామన్నారు. ఎంజేపీ గురుకులాల్లో చదివే విద్యార్థులకు విద్యా బోధనతో పాటు క్రీడల్లోనూ రాణించేలా స్పోర్ట్స్ కిట్లు, ట్రాక్ సూట్లు కూడా ఇస్తున్నామన్నారు. హాస్టళ్లు, గురుకులాల్లో ఆర్వో ప్లాంట్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మంత్రి నారా లోకేష్ వంద రోజుల ప్రణాళికతో ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివే విద్యార్థులు టెన్త్, ఇంటర్‌లో అత్యుత్తమ ఫలితాలు సాధించారన్నారు. కార్పొరేట్, ప్రైవేటు విద్యా సంస్థల కంటే అత్యధిక ఫలితాలు సాధించారన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో రక్షణతో కూడిన అత్యుత్తమ బోధన అందిస్తున్నారని మంత్రి సవిత తెలిపారు.

**84మంది విద్యార్థులకు రూ.36 లక్షల నగదు పురస్కారాలు**

తన తండ్రి పేరు మీద ఏర్పాటు చేసిన ఎస్సార్సార్ ట్రస్ట్ ద్వారా రాయలసీమకు చెందిన 84 మంది కురుబ, కురుమ, కురవ విద్యార్థులకు రూ.36 లక్షల నగదు పురస్కారాలను మంత్రి సవిత అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి టెన్త్‌లో 580 మార్కులు సాధించిన 26 మంది విద్యార్థులకు రూ.25 వేల చొప్పున రూ.6.50 లక్షల నగదు పురస్కారాలు అందజేశారు. ఇంటర్‌లో 950 మార్కులు సాధించిన 59 మంది విద్యార్థులకు రూ.50 వేల చొప్పున రూ.29.50 లక్షలు అందజేశారు. ఇంజినీరింగ్ చదివే విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు కూడా అందజేస్తున్నామన్నారు. తన తండ్రికి విద్య అంటే ఎంతో మక్కువని, అన్ని దానాల కంటే విద్యాదానం గొప్పదని భావించేవారని, అందుకే ఆయన పేరు మీద చదువులో రాణించే పేద విద్యార్థులకు ప్రోత్సహిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. అంతకుముందు తల్లిదండ్రులు దైవ స్వరూపాలని పేర్కొంటూ, విద్యార్థులతో మంత్రోచ్చారణల మధ్య తమను కన్నవారి కాళ్లు కడిగించారు. మంత్రి సవితను కురుబ సామాజిక వర్గీయులు, ఉద్యోగ సంఘ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ప్రతిభ పురస్కారాల ప్రదానం అనంతరం విద్యార్థులతో కలిసి మంత్రి సవిత భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుబ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, రాష్ట్ర కురుబ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రామకృష్ణ, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, కూటమి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

---

## బంగాళాఖాతంపై ద్రోణి..
# ఏపీలో నేడు విస్తృత వర్షాలు

- 13 జిల్లాలకు పిడుగులు, ఉరుముల హెచ్చరికలు
- లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

అమరావతి (చైతన్య రథం): పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన ద్రోణి దక్షిణ కోస్తాంధ్ర నుండి తమిళనాడు వరకు నైరుతి బంగాళాఖాతం మీదుగా విస్తరించి ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. సోమవారం (15-06-26) పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని హెచ్చరించారు.

ఈ ద్రోణి ప్రభావంతో మన్యం, అల్లూరి, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, పల్నాడు, ప్రకాశం, మార్కాపురం, నెల్లూరు, నంద్యాల, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందని తెలిపారు. అలాగే శ్రీకాకుళం, పోలవరం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, గుంటూరు, బాపట్ల, చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు.

ఆదివారం సాయంత్రం 5 గంటల నాటికి విజయనగరం జిల్లా నెల్లిమర్లలో 38 మిమీ, గుర్లలో 35.7 మిమీ, శ్రీ సత్యసాయి జిల్లా మడకశిరలో 33 మిమీ, శ్రీకాకుళం జిల్లా లావేరులో 32 మిమీ, మన్యం జిల్లా సీతంపేటలో 32 మిమీ, శ్రీకాకుళం జిల్లా జి. సిగడాంలో 30.5 మిమీ వర్షపాతం రికార్డైందని తెలిపారు.

ఈదురుగాలులు, ఉరుములతో వర్షం పడే సమయంలో ప్రజలు చెట్ల కింద, భారీ హోర్డింగ్స్ వద్ద నిలబడొద్దని సూచించారు. వర్షాలతో పొంగిపొర్లే వాగులు, కాలువలతో లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రకాశం బ్యారేజి వద్ద నీటిని దిగువకు విడుదల చేస్తున్నందున కృష్ణా నది పరివాహక ప్రాంత ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నదిలో పశువులను వదిలేయకుండా సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. వర్షపు గాలుల వల్ల ఎక్కడైనా విద్యుత్ తీగలు తెగిపడి ఉంటే వాటికి వీలైనంత దూరంగా ఉండాలన్నారు. ఆకాశం మేఘావృతమై ఉరుములు వినిపించిన వెంటనే పొలాల్లో పనిచేసే రైతులు, పశు కాపరులు మరింత అప్రమత్తంగా ఉండి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలన్నారు.

---

# డీఎస్సీ నియామకాలపై తప్పుడు ప్రచారాలను నమ్మొద్దు

- రాజకీయ లబ్ధి కోసం వైసీపీ నేతల దుష్ప్రచారం
- మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి



రాయచోటి (చైతన్యరథం): డీఎస్సీ 2025 నియామకాలపై గత కొద్ది రోజులుగా కొందరు వ్యక్తులు ఒక పద్ధతి ప్రకారం తప్పుడు ప్రచారాలకు పాల్పడుతున్నారని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మండిపడ్డారు. సంబంధిత ఉన్నతాధికారులు ప్రతి అంశంపై స్పష్టమైన వివరణలు ఇచ్చినప్పటికీ, అదే ఆరోపణలను పదేపదే ప్రచారం చేయడం బాధ్యతారాహిత్యమని రాయచోటి కార్యాలయం నుండి విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. తాజాగా స్పోర్ట్స్ కోటాలో టెట్ అర్హత లేకుండానే కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారికి డీఎస్సీ పోస్టులు కేటాయించారంటూ జరుగుతున్న ప్రచారం పూర్తిగా అసత్యమని మంత్రి స్పష్టం చేశారు. బాధ్యతాయుత పదవులు నిర్వహించిన వ్యక్తులే ఇటువంటి తప్పుడు ప్రచారానికి పాల్పడటం విచారకరమన్నారు. డీఎస్సీ 2025లో మొత్తం 15,941 మంది నియమితులయ్యారని, వారిలో 7,955 మంది మహిళలు ఉన్నారని తెలిపారు. మాజీ సైనికులు, దివ్యాంగులు, వివిధ రిజర్వేషన్ వర్గాలకు చెందిన అభ్యర్థులకు నిబంధనల ప్రకారం అవకాశాలు కల్పించామని పేర్కొన్నారు. స్పోర్ట్స్ కోటా కింద మొత్తం 372 మంది మాత్రమే ఎంపిక కాగా, వారిలో బీసీలు 50 శాతం, ఎస్సీలు 30 శాతం, ఎస్టీలు 8 శాతం, ఓసీలు 12 శాతం ఉన్నారని వివరించారు. ఓసీ వర్గానికి చెందిన వారిలో కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారు కేవలం 9 మంది మాత్రమే ఉన్నారని, అదే కోటాలో కాపు, రెడ్డి, వైశ్య, క్షత్రియ, బ్రాహ్మణ, ముస్లిం వర్గాలకు చెందిన అభ్యర్థులు కూడా ఉన్నారని తెలిపారు. అన్ని నియామకాలు పూర్తిస్థాయి అర్హతలు, నిబంధనలు, రోస్టర్ విధానాలకు అనుగుణంగానే జరిగాయని స్పష్టం చేశారు. పూర్తి అర్హతతో ఎంపికై ప్రస్తుతం ఉపాధ్యాయ వృత్తిలో సేవలందిస్తున్న వారిపై తప్పుడు ప్రచారం చేయడం ద్వారా వారి మనోధైర్యాన్ని దెబ్బతీయాలని చూడటం సరికాదన్నారు. సమాజంలో కల్లోలం సృష్టించేలా అసత్య ప్రచారాలు చేయడం క్షంతవ్యం కాదని హెచ్చరించారు. ప్రజలు ఇటువంటి తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని విజ్ఞప్తి చేసిన మంత్రి, అసత్య సమాచారం వ్యాప్తి చేసి ప్రజలను తప్పుదోవ పట్టించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు.

---

# గ్రామాల్లో టీడీపీ జోష్

**రోజురోజుకూ పెరుగుతోంది!**

**వైసీపీకి షాక్.. టీడీపీలో భారీగా చేరికలు**

రాయచోటి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వైసీపీ శ్రేణులు టీడీపీలోకి చేరుతున్నారు. దీంతో.. రోజురోజుకూ గ్రామాల్లో పార్టీ జోష్ కనిపిస్తోంది. ఆదివారం సైతం వైసీపీకి చెందిన పలు కుటుంబాలు టీడీపీలో చేరడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. లక్కిరెడ్డిపల్లి మండలం దిన్నెపాడు గ్రామం వడ్డేపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు వైసీపీ కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. పార్టీ కండువాలు కప్పి వారిని ఆత్మీయంగా ఆహ్వానించిన మంత్రి, పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. "ప్రజల విశ్వాసమే టీడీపీ బలం.. అభివృద్ధే మా లక్ష్యం" అని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో అటవీశాఖ డైరెక్టర్ వై పెద్దరెడ్డయ్య యాదవ్, మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్, క్లస్టర్ కన్వీనర్ శంకారపు జయరాం, లక్కిరెడ్డిపల్లి సింగిల్ విండో అధ్యక్షుడు లక్ష్మీరాజు, చెరువు చైర్మన్ మోహన్ రెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# మైనారిటీ విద్యార్థులకు
# రూ.6 కోట్లతో అత్యుత్తమ రెసిడెన్షియల్ విద్య

- 250 మంది విద్యార్థులకు ప్రముఖ విద్యా సంస్థల్లో ప్రవేశాలు
- బాలికల ఎంపిక 41 శాతానికి చేరడం శుభపరిణామం
- మైనారిటీ విద్యార్థుల భవిష్యత్తుకు వక్ఫ్ బోర్డు భరోసా
- మైనారిటీ సంక్షేమ మంత్రి ఎన్.ఎమ్.డి. ఫరూఖ్





విజయవాడ (చైతన్య రథం): రాష్ట్ర మైనారిటీ సంక్షేమం, వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక తుమ్మలపల్లి కళాక్షేత్రంలో తాలిమ్-ఏ-హునర్ టాలెంట్ టెస్ట్‌లో ఉత్తీర్ణులైన 250 మంది విద్యార్థులకు కాలేజ్ అలాట్మెంట్ సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమానికి మైనారిటీ సంక్షేమ, న్యాయ, వక్ఫ్ మరియు ఉర్దూ అకాడమీ శాఖల మంత్రి ఎన్.ఎమ్.డి. ఫరూఖ్ హాజరై మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిపాలనా కాలంలో ముస్లిం విద్యార్థులు బాగా చదువుకుని మంచి స్థాయికి చేరుకున్నారన్నారు. రాష్ట్ర మైనారిటీ విద్యార్థుల అభ్యున్నతి, విద్యా వికాసమే ధ్యేయంగా వక్ఫ్ బోర్డు తీసుకున్న నిర్ణయాలు అభినందనీయమని, ఇవి మైనారిటీల చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతాయన్నారు. పేదరికంలో ఉన్న మైనారిటీ ఆడపిల్లలు, విద్యార్థులు ఉన్నత చదువుల నుంచి స్కూల్ డ్రాపౌట్ కాకుండా ఉండేందుకు వక్ఫ్ బోర్డు తన సొంత వనరుల ద్వారా దాదాపు రూ.5 కోట్ల ఖర్చుతో విద్యార్థులను చదివించేందుకు ముందుకు రావడం గొప్ప విషయమన్నారు. పదవ తరగతిలో 450 మార్కులకు తగ్గకుండా అర్హత సాధించిన విద్యార్థులకు ప్రత్యేక పరీక్ష ద్వారా ఎంపిక చేసి ఉచిత రెసిడెన్షియల్ విద్యా కార్యక్రమాన్ని అందిస్తున్నారన్నారు.

గతంలో కర్నూలు, గుంటూరు, నిజామాబాద్‌లలో ప్రారంభమైన రెసిడెన్షియల్ (గురుకుల) పాఠశాలల స్ఫూర్తితో మరిన్ని విద్యా సంస్థలను బలోపేతం చేయనున్నామన్నారు. రాష్ట్రంలో వక్ఫ్ బోర్డుకు ఉన్న దాదాపు 11,000 ఎకరాల భూములను కాపాడుకుంటూ, విజయవాడ, గుంటూరు, నెల్లూరు వంటి నగరాల్లో ఉన్న విలువైన వక్ఫ్ ఆస్తులను వాణిజ్యపరంగా అభివృద్ధి చేసి బోర్డు ఆదాయాన్ని పెంచాలని పిలుపునిచ్చారు. ఆక్రమణలకు గురైన మిగిలిన భూములను తిరిగి స్వాధీనం చేసుకునేందుకు చట్టపరమైన చర్యలు వేగవంతం చేయనున్నామన్నారు.

గతంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హయాంలో ప్రవేశపెట్టిన ఉచిత కంప్యూటర్ శిక్షణా కార్యక్రమాల తరహాలోనే, ప్రస్తుత ఐటీ యుగానికి అనుగుణంగా మైనారిటీ యువతకు స్కిల్ డెవలప్‌మెంట్, ఐటీ శిక్షణ అందించేందుకు ప్రాధాన్యత ఇవ్వనున్నామన్నారు. మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో విద్యా రంగానికి లభిస్తున్న మద్దతుతో డీఎస్సీ ద్వారా ఇప్పటికే ఎంతోమంది మైనారిటీ అభ్యర్థులు ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారని గుర్తుచేశారు. వక్ఫ్ బోర్డు తీసుకున్న ఈ అద్భుతమైన నిర్ణయాలకు ప్రభుత్వం తరఫున, కలెక్టర్ల ద్వారా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ తాలీమ్-ఎ-హునర్ టెస్ట్‌లో 250 మంది మెరిట్ విద్యార్థులను ఎంపిక చేసి, వారి చదువు కోసం దాదాపు ఆరు కోట్ల రూపాయలు ఖర్చు చేయబోతున్నట్లు తెలిపారు. ఈ ఎంపిక ప్రక్రియలో మొత్తం 7,400 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 6,605 మంది పిల్లల నుంచి ఈ విద్యార్థులను ఉచిత రెసిడెన్షియల్ విద్యా కార్యక్రమానికి ఎంపిక చేశామన్నారు. ముస్లిం విద్యార్థులకు ఇళ్ల వద్ద సరైన వాతావరణం ఉండకపోవచ్చని, పోటీని తట్టుకునేలా తీర్చిదిద్దడానికి రెసిడెన్షియల్ విద్య ఎంతో అవసరమని పేర్కొన్నారు. సంప్రదాయవాద ఆలోచనల వల్ల ఆడపిల్లలను హాస్టళ్లకు పంపడానికి వెనుకాడుతుంటారని, వారిని ప్రోత్సహించడానికి 33 శాతం రిజర్వేషన్ కేటాయించగా, ఊహించని విధంగా 41 శాతం మంది ఆడపిల్లలు దీనికి ఎంపికయ్యారని ఆనందం వ్యక్తం చేశారు. ఎంపికైన విద్యార్థులను విజయవాడలోని ప్రతిష్ఠాత్మకమైన చైతన్య గోశాల క్యాంపస్‌లో చేర్పించి ఉన్నత విద్యను అందించబోతున్నట్లు చైర్మన్ ప్రకటించారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా, పేదరికం చదువుకు అడ్డుకాకూడదనే ఉద్దేశంతో పీ4 కార్యక్రమంలో భాగంగా ఈ విద్యా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నట్లు ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ తెలియజేశారు.

స్థానిక పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ ముస్లిం సోదరులతో తమ కుటుంబానికి దశాబ్దాలుగా ఉన్న వ్యాపార, సాంస్కృతిక సంబంధాలను గుర్తుచేసుకున్నారు. తల్లికి వందనం ద్వారా ముస్లిం విద్యార్థులకు కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి ఒక్కొక్కరికీ రూ.15,000 చొప్పున అందుతుందని, దీనివల్ల వెనుకబడిన ముస్లిం కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందని హర్షం వ్యక్తం చేశారు. సుమారు 7,400 దరఖాస్తుల నుంచి ఎంపికైన విద్యార్థులను వక్ఫ్ బోర్డు ఖర్చులతో రాష్ట్రంలోని ఉత్తమ కార్పొరేట్ కాలేజీలలో (ఐఐటీ, మెడికల్ కోచింగ్) చేర్పించడాన్ని అభినందించారు. స్వర్ణాంధ్ర 2047 సాధనలో నేటి యువతదే కీలక పాత్రని, ఏఐ, క్వాంటం కంప్యూటింగ్ వంటి ఆధునిక కోర్సులు చదివి ఇక్కడే ఉద్యోగాలు పొందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. యువత ఉపాధి కోసం షాదీఖానాలలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలని ఆకాంక్షిస్తున్నారన్నారు.

శాసన మండలి సభ్యులు జకియా ఖానమ్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ఎవ్వరూ చేయని విధంగా పేద ముస్లిం విద్యార్థుల కార్పొరేట్ చదువుల కోసం వక్ఫ్ బోర్డు చైర్మన్ తీసుకున్న ఈ వినూత్న నిర్ణయం అభినందనీయమని కొనియాడారు. ఎంపికైన 250 మంది విద్యార్థులు బాగా చదువుకుని, సమాజంలో ఉన్నత ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రుల కలలను నిజం చేయాలని, కమ్యూనిటీకి స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు.

మైనారిటీ వ్యవహారాల సలహాదారు షరీఫ్ మహ్మద్ మాట్లాడుతూ ముస్లిం విద్యార్థులు ప్రభుత్వం, వక్ఫ్ బోర్డు కల్పిస్తున్న ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యలో రాణించాలని సూచించారు. క్రమశిక్షణ, కష్టపడి చదవడం ద్వారా జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. విద్యతోనే కుటుంబాల అభివృద్ధి సాధ్యమవుతుందని, ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థి బాధ్యతగా స్వీకరించాలని అన్నారు.

శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ ఏ కుటుంబంలో విద్యాధికులు ఉంటారో ఆ కుటుంబం అన్ని విధాలుగా ముందుకు వెళ్తుందని, నూరు శాతం అక్షరాస్యత సాధించడంలో తల్లిదండ్రుల చిత్తశుద్ధి ముఖ్యమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 1995లో వేసిన విద్యా పునాదుల వల్లే నేడు రాష్ట్రంలో విద్యాధికులు పెరుగుతున్నారని, పిల్లలను బడికి పంపడంపై ఆయనకున్న గట్టి సంకల్పాన్ని గుర్తుచేశారు.

శాసనసభ్యులు మహ్మద్ నజీర్ అహ్మద్ మాట్లాడుతూ ముస్లిం సమాజం సామాజికంగా, ఆర్థికంగా ఎదగడానికి విద్యే ఏకైక మార్గమని, ఖురాన్ ఆదేశాల ప్రకారం విద్య అనేది నమాజ్ లాంటి ఒక తప్పనిసరి అవసరమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెచ్చిన ఉమ్మీద్ పోర్టల్ మరియు బడ్జెట్ ద్వారా రాష్ట్రంలో 65 వేల ఎకరాల వక్ఫ్ ఆస్తులను కాపాడడం జరిగిందని చెప్పారు. ఈ మంచి విద్యా కార్యక్రమానికి తన వంతుగా లక్ష రూపాయల విరాళం ప్రకటిస్తూ, భవిష్యత్తులో మరింత సహాయం చేస్తానని హామీ ఇచ్చారు.

రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ మహమ్మద్ ఫరూఖ్ షుబ్లీ మాట్లాడుతూ దేశ చరిత్రలోనే మొదటిసారిగా వక్ఫ్ బోర్డు ఆదాయాన్ని మైనారిటీ విద్యార్థుల ప్రయోజనాల కోసం కేటాయించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు సభ ద్వారా ధన్యవాదాలు తెలియజేస్తున్నారన్నారు. ప్రభుత్వ సహాయాన్ని గుర్తించి, విద్యార్థుల సంఖ్యను భవిష్యత్తులో 2,500కి పెంచుకునేలా కమ్యూనిటీ నుండి మంచి స్పందన రావాలని కోరారు.

విజయవాడ డీసీపీ షరీనా బేగం మాట్లాడుతూ ముస్లిం మైనారిటీలలో అక్షరాస్యత చాలా తక్కువగా ఉందని, ఖురాన్ అంటేనే "చదవడం" అని అర్థం ఉన్నప్పుడు మనం చదువులో వెనుకబడడం ఆలోచించాల్సిన విషయమని అన్నారు.

పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎ. తమీమ్ అన్సారియా మాట్లాడుతూ ఏపీ వక్ఫ్ బోర్డు తాలీమ్-ఏ-హునర్ ప్రోగ్రాం కింద ఎంపికైన 250 మంది విద్యార్థులను, వారి తల్లిదండ్రులను అభినందించారు. ఈ అడ్మిషన్ లెటర్ విద్యార్థుల జీవితాలను మార్చే ఒక పాస్‌పోర్ట్ లాంటిదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్లుగా విద్యా రంగంలో ఎన్నో సంస్కరణలు తీసుకు వచ్చిందన్నారు.

కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ మహమ్మద్ ఫరూఖ్ షుబ్లీ, ఏపీనూర్ భాషా/దూదేకుల సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా, ఏపీ స్టేట్ షేక్ వెల్ఫేర్ మరియు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వీఎస్ ముఖ్తియార్, వక్ఫ్ బోర్డు సీఈఓ యాకుబ్ బాషా, మాజీ ఎమ్మెల్సీ షేక్ మహ్మద్ ఇక్బాల్, ముత్తావలీలు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.







# విద్యుత్ కష్టాలను కడతేర్చిన ఎమ్మెల్యే గజపతిరాజు

## నేరుగా కలిసి ధన్యవాదాలు తెలిపిన సరస్వతీదేవి ఆలయ ప్రాంతవాసులు

విజయనగరం (చైతన్యరథం): పట్టణం 44 వ డివిజన్ అయ్యన్నపేటలో సరస్వతి దేవి ఆలయం ప్రాంతంలో రహదారులు, కాలువలు మంజూరు చేయడం నూతన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేసినందుకు శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజును స్థానికులు కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ మా ప్రాంతంలో ఎన్నో ఏళ్లుగా రహదారులు, కాలువలు లేక అవస్థలు పడుతున్నామని, విద్యుత్ లో-వోల్టేజ్ వలన ఎదుర్కొంటున్న సమస్యలను ఫిబ్రవరి నెలలో వినతి ద్వారా శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు దృష్టికి మా ప్రాంత వాసులు తీసుకురావడం జరిగిందని, దీనికి స్పందించిన ఎమ్మెల్యే వాటిని మంజూరు చేసి మా సమస్యలను దూరం చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుటకు వచ్చామని అన్నారు.





విజయనగరం విజ్జి స్టేడియంలో నిర్వహిస్తున్న 5వ సబ్ జూనియర్ రాష్ట్ర స్థాయి బాక్సింగ్ టోర్నమెంట్ విజేతలకు శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు చేతులు మీదుగా బహుమతులు ప్రదానం జరిగింది.

# పకడ్బందీగా కూటమి రెండేళ్ల విజయోత్సవ సభ ఏర్పాట్లు

## పరిశీలించిన ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి

పార్వతీపురం (చైతన్యరథం): మన్యం జిల్లా కురుపాం నియోజకవర్గ కేంద్రంలో సోమవారం జరగనున్న కూటమి ప్రభుత్వం రెండేళ్ల విజయోత్సవ సభ ఏర్పాట్లను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి ఆదివారం పరిశీలించారు. సభా ప్రాంగణాన్ని సందర్శించిన ఎమ్మెల్యే వేదిక ఏర్పాటు, నాయకులు, కార్యకర్తలు కూర్చునే ఏర్పాట్లు, తాగునీరు, పార్కింగ్, భద్రతా చర్యలు తదితర అంశాలను పరిశీలించి సంబంధిత నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమానికి నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి పెద్ద సంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు హాజరుకానున్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న విజయోత్సవ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం



అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేసే వేదికగా ఈ సభ నిలుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి కోలా రంజిత్ కుమార్, కూటమి నాయకులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.





కవిటి పంచాయతీ కొత్తపాలెం గ్రామంలో మరియు ఇద్దివానిపాలెం గ్రామంలో మంచినీటి కుళాయిల ప్రారంభోత్సవం కార్యక్రమాల్లో మన ఇచ్ఛాపురం శాసనసభ్యులు రాష్ట్ర ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ బాబు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను సమర్ధవంతంగా పూర్తి చేయాలి



గుంటూరు (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గంలో సర్ ప్రక్రియను ప్రతిష్టాత్మకంగా తీసుకుని సమర్ధవంతంగా పూర్తి చేయాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు. ఆదివారం గుంటూరు జిల్లా టీడీపీ కార్యాలయం (అరండల్‌పేట)లో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి అధ్యక్షతన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అవగాహన సదస్సు నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నియోజకవర్గంలోని డివిజన్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జీలు, బిఎల్ఏ లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... సర్ అనేది ఓటరు జాబితాలను ప్రక్షాళన చేసి, అర్హులైన నిజమైన ఓటర్లను గుర్తించే అత్యంత కీలకమైన ప్రక్రియ అని, ఒక ప్రాంతంలో నివసించే అర్హులైన పౌరులకే ఓటు హక్కు ఉండేలా చూడటమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని వివరించారు. 2002లో చేపట్టిన సమగ్ర ఓటరు సర్వే తర్వాత అనేక మార్పులు చోటుచేసుకున్నాయని, కొందరు ఇతర ప్రాంతాలకు వెళ్లిపోవడం, మరికొందరు కొత్తగా చేరడం, మరణాలు, వివాహాల కారణంగా చిరునామాలు మారడం వంటి పరిణామాల నేపథ్యంలో ఓటరు జాబితాలను నవీకరించడం అవసరమైందన్నారు. నిజమైన ఓటర్లను గుర్తించి ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి సర్ ఉపయోగపడుతుందని చెప్పారు. నిజాయితీగా ప్రజల మద్దతు ఉన్న నాయకత్వానికి ఈ ప్రక్రియపై ఎలాంటి భయం అవసరం లేదని, ప్రజల విశ్వాసంతో పనిచేసే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇప్పటివరకు పార్టీ పట్ల ఎంత నిబద్ధతతో పనిచేశారో, అదే స్థాయిలో ఈ ప్రక్రియ పట్ల కూడా బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. ప్రతి బూత్ ఇంచార్జి తమ పరిధిలోని ప్రతి ఓటరును గుర్తించి, నిబంధనల ప్రకారం వివరాలను నమోదు చేయాలని, ఎన్నికల సంఘం నిర్దేశించిన విధానాలను తప్పనిసరిగా పాటించాలని ఎమ్మెల్యే తెలిపారు. సాంకేతిక అంశాలపై ఎవరికి ఏవైనా సందేహాలు ఉంటే వెంటనే సంబంధిత నాయకులు, పార్టీ కార్యాలయం లేదా సాంకేతిక బృందాన్ని సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఎలాంటి మాల్‌ప్రాక్టీస్‌లకు తావు ఇవ్వకూడదని, ఇతర పార్టీలు చేసే ప్రతి చర్యపై అప్రమత్తంగా ఉండటంతో పాటు, పూర్తి అవగాహనతో విధులు నిర్వహించాలని సూచించారు. అలాగే ఐదు రోజుల తర్వాత మరో సమీక్షా సమావేశాన్ని నిర్వహించి, ఫీల్డ్‌లో ఎదురైన సమస్యలను చర్చించి పరిష్కార మార్గాలు సూచిస్తామని వెల్లడించారు. నియోజకవర్గంలోని ప్రతి డివిజన్ పనితీరుపై పూర్తి స్థాయి మానిటరింగ్ ఉంటుందని, అందరూ తమ సామర్థ్యానికి అనుగుణంగా ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని కోరారు. ఎస్ఐఆర్ ప్రక్రియ తెలుగుదేశం పార్టీకి ప్రతిష్టాత్మకమైన అంశమని కార్యకర్తలంతా సైనికుల్లా పనిచేసి, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి" అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నిమ్మల శేషయ్య, తాళ్ళ వెంకటేష్, గవిని సతీష్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఐదేళ్లు అభివృద్ధిని గాలికొదిలేసిన గొడ్డలి పార్టీ

## రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు



పాలకొల్లు (చైతన్యరథం): రాష్ట్రంలో గత ఐదేళ్లు గొడ్డలి పార్టీ నాయకులు పదవులు అనుభవించారే గాని అభివృద్ధిని గాలికి వదిలేసారని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు నియోజకవర్గం యలమంచిలి మండలం మేడపాడు గ్రామంలో ఆదివారం రూ.2.39 కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు కూటమి నాయకులతో కలిసి ఆయన ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు నిర్వహించారు. రూ 149 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం ప్రారంభోత్సవం, రూ 50 లక్షల తో స్మశాన వాటిక అభివృద్ధి పనులకు శంకుస్థాపన, మరో 40 లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మంత్రికి పెద్ద సంఖ్యలో స్వాగతం పలికి పూల వర్షం కురిపించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద జరిగిన సభలో మంత్రి రామానాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ రెండేళ్లలో ఒక్క మేడపాడు గ్రామానికి సంబంధించి 20 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేసామంటూ చెప్పుకొచ్చారు. మేము చేసిన అభివృద్ధి పనులను గత ఐదేళ్లు గొడ్డలి పార్టీ నాయకులు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. గత ఐదేళ్లలో అధికారంలో ఉన్న జగన్ అభివృద్ధిని పట్టించుకోకుండా తాడేపల్లి ప్యాలెస్‌కే పరిమితమై పాలన చేశారని, ఒకవేళ అడపాదడపా వచ్చిన పరదాలు, భారీకేడ్లు, 30 యాక్ట్, 144 సెక్షన్, ముందస్తు అరెస్టులు, హౌస్ అరెస్టులను అడ్డుపెట్టుకొని వచ్చేవారన్నారు. విమర్శించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గత ప్రభుత్వం దెబ్బతీసిందని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం దానిని మెరుగుపరిచే దిశగా చర్యలు తీసుకుంటోందని అంటే వెంటిలేటర్ నుంచి ఐసీయూలోకి తీసుకొచ్చామన్నారు. కూటమి ప్రభుత్వానికి 20 నెలలు పూర్తవుతున్న ఈ సమయంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సమాంతరంగా అమలవుతున్నాయని పేర్కొన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, మోడీల కలయికతో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం వేగంగా జరుగుతోందని మంత్రి వివరించారు. గత ప్రభుత్వంలో టిడ్కో ఇళ్ల లబ్ధిదారులకు తాళాలు అందించే కార్యక్రమంలో ప్రోటోకాల్ ప్రకారం ఎమ్మెల్యేగా తనను జిల్లా కలెక్టర్ ఆహ్వానిస్తే వేదిక పైకి ఎక్కకుండా గెంటేసి తనపై గొడ్డల పార్టీ రౌడీ మూకలు చాకులతో దాడి చేసిన విషయాన్ని గుర్తుచేసిన మంత్రి, ప్రజాస్వామ్యంలో హింసను ప్రోత్సహించే నాయకత్వాన్ని ప్రజలు తిరస్కరించాలని పిలుపునిచ్చారు. 2019లో అధికారంలోకి వస్తే రఫా రఫ్ఫా అంటూ గంగమ్మ జాతరలో పొట్టేలు తలలు నరికినట్లు నరుకుతామని గొడ్డల పార్టీ నాయకులు బెదిరిస్తు ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తున్నారన్నారు. పాలకొల్లు నియోజకవర్గంలో స్మశాన వాటికలను ఆరోగ్యకర సుందరవణంగా అభివృద్ధి చేస్తుంటే గొడ్డలి పార్టీ నాయకులు తప్పు పడుతున్నారంటే వారి నైజం అర్థమవుతుందన్నారు. ప్రజాస్వామ్యంలో ఉండే అర్హత లేని గొడ్డలి పార్టీని భూస్థాపితం చేసి మంచి పాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని మంత్రి నిమ్మల కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు అశ్విని, కూటమి నాయకులు మామిడి శెట్టి పెద్దిరాజు, చల్లా నరేంద్ర కుమార్, అడ్డాల రాజశేఖర్,కడలి గోపి, పీతల శ్రీనివాస్, బోనం నాని, చేగొండి రవిశంకర్, వీరా వీరాజీ, పెచ్చెట్టి పణి,పెచ్చెట్టి వెంకటేశ్వరరావు, కుక్కల కృష్ణ, దుర్గాప్రసాద్, చిట్టూరి ఆంజనేయులు, వినుకొండ దుర్గాజీ, గాది వరదయ్య, ఆకుమర్తి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



ఎస్పైఆర్‌పై అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ నిడదవోలు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బూరుగుపల్లి శేషారావు



# అవాకులు చెవాకులు పేలితే అంతు చూస్తాం

## వైసీపీ మూకలకు తెలుగుమహిళల హెచ్చరిక




విశాఖపట్టణం (చైతన్యరథం): జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యలయంలో విలేకరుల సమావేశం జరిగింది. సమావేశంలో తెలుగు మహిళలు పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర పార్టీ కార్యదర్శి సర్వసిద్ది అనంత లక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర హోం మంత్రి అనిత ఎంత కష్టపడి ఏ స్థాయి నుంచి వచ్చిందో అందరికీ తెలుసు అందరం చూశామన్నారు. ఆమె గురించి, మంత్రి లోకేశ్ గురించి అవాకులు చెవాకులు పేలితే ఇరుకునేది లేదని హెచ్చరించారు. సమావేశంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి సర్వసిద్ది అనంత లక్ష్మి, కేదారి లక్ష్మి, పార్లమెంట్ కార్యదర్శి తాడి వేణికుమారి, భీమిలి మహిళా అధ్యక్షురాలు బోయి రమాదేవి,దాడి రామలక్ష్మి,కంఠం శెట్టి భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

# స్థానిక ప్రజల సహకారంతోనే ప్రగతి సాధన సాధ్యం

## పెనమలూరు నియోజకవర్గ శాసనసభ్యుడు బోడే ప్రసాద్



పెనమలూరు (చైతన్యరథం): పోరంకి గ్రామంలో సుమారు రూ.1 కోటి వ్యయంతో నిర్మించిన మూడు సిమెంట్ రోడ్లను ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని పెనమలూరు నియోజకవర్గ శాసనసభ్యుడు బోడే ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,దాదాపు 20 నుంచి 30 సంవత్సరాలుగా శిథిలావస్థకు చేరుకుని ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న రోడ్లను పూర్తిగా తొలగించి ఆధునిక సిమెంట్ రోడ్లుగా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు,ఈ కార్యక్రమానికి హాజరై ఘన స్వాగతం పలికిన పోరంకి ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు...పోరంకి బిడ్డగా నేను ఎప్పటికీ మీ ప్రేమాభిమానాలకు రుణపడి ఉంటాను. ప్రతి ఎన్నికలోనూ నాపై చూపిస్తున్న విశ్వాసానికి ఎంత చేసినా ఋణం తీర్చుకోలేను అని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు...కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా తాడిగడప మున్సిపాలిటీ పరిధిలోని కానూరు,పోరంకి,యనమలకుదురు, తాడిగడప ప్రాంతాల్లో సుమారు రూ.100 కోట్లకు పైగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు,ఇప్పటికే అనేక పనులు పూర్తయ్యాయని,మరికొన్ని పనులు పురోగతిలో ఉన్నాయని చెప్పారు. ఇటీవల కురిసిన తొలి వర్షాలతో కొన్ని ప్రాంతాల్లో బురద రోడ్లు తీవ్ర ఇబ్బందులు కలిగించడంతో ప్రజలు రోడ్ల నిర్మాణం కోసం విజ్ఞప్తి చేశారని గుర్తుచేశారు,గత రెండేళ్లలో భారీగా నిధులు ఖర్చు చేయడంతో కొంత నిధుల కొరత ఏర్పడినప్పటికీ,మిగిలిన పనులను కూడా దశలవారీగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు...ప్రస్తుతం నడవడానికి కూడా వీలు లేని బురద రోడ్లపై తాత్కాలిక ఉపశమనంగా గ్రావెల్, జీఎస్‌బీ మెటీరియల్ వేయించి ప్రజలకు ఇబ్బందులు తగ్గించే చర్యలు చేపట్టామని తెలిపారు,సుమారు రూ.3.5 కోట్ల వ్యయంతో వందకు పైగా రోడ్ల అభివృద్ధికి టెండర్లు ప్రక్రియలో ఉన్నాయని,రాబోయే నెల రోజుల్లో పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. ప్రస్తుతం తాత్కాలికంగా మెటీరియల్ వేసిన రోడ్లను భవిష్యత్తులో శాశ్వత సిమెంట్ రోడ్లుగా అభివృద్ధి చేస్తామని,ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు...తాడిగడప మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తూ,అభివృద్ధిలో ముందువరుసలో నిలిపేందుకు మరిన్ని కార్యక్రమాలు చేపడతామని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# మరో విజయ(వాడ)మాల్యా కేశినేని నానీ

## విరుచుకుపడిన ఎంపీ కేశినేని చిన్ని



విజయవాడ (చైతన్యరథం): మాజీ ఎంపీ కేశినేని నానీపై విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గత కొద్ది రోజులుగా తనపై, తన కుటుంబ సభ్యులపై సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న విష ప్రచారానికి సమాధానంగా నిర్వహించిన మీడియా సమావేశంలో చిన్ని సంచలన ఆరోపణలు చేశారు. బ్యాంకు రుణాల వ్యవహారం నుంచి ప్రభుత్వ వ్యతిరేక ప్రచారం వరకు పలు అంశాలపై నానీని లక్ష్యంగా చేసుకుని ప్రశ్నల వర్షం కురిపించారు. విజయవాడ చరిత్రలోనే అతిపెద్ద బ్యాంకు రుణ కుంభకోణాల్లో ఒకటిగా చెప్పుకునే రూ.120 కోట్ల రుణ వ్యవహారంపై మాజీ ఎంపీ నానీ సమాధానం చెప్పాలని చిన్ని డిమాండ్ చేశారు."ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు నుంచి వందల కోట్ల రూపాయల రుణాలు తీసుకుని, 11 సంవత్సరాలు గడిచినా వాటి చెల్లింపుల విషయంలో స్పష్టత లేకపోవడం ఎందుకు? సాధారణ రైతు, వ్యాపారి ఒక నెల ఈఎంఐ ఆలస్యం చేస్తే నోటీసులు పంపే బ్యాంకులు, ఇంత పెద్ద మొత్తంలో బకాయిలున్నా ఎందుకు మౌనం వహిస్తున్నాయి?" అని ప్రశ్నించారు. నానీ నివసిస్తున్న ఇల్లు, ఆయన నిర్వహించే హోటల్ కూడా బ్యాంకు తనఖాలో ఉన్న ఆస్తులేనని ఆరోపించిన చిన్ని, అప్పులు చెల్లించని పరిస్థితిలో ఆ ఆస్తులు ప్రజల ఆస్తులుగా పరిగణించాల్సిందేనని అన్నారు. "బ్యాంకుకు తనఖా పెట్టిన ఆస్తులు అప్పు తీర్చకపోతే అవి బ్యాంకు ఆస్తులు. బ్యాంకులు ప్రజల డబ్బుతో నడుస్తాయి. కాబట్టి అవి ప్రజల ఆస్తులే. అలాంటి ఆస్తులను ఉపయోగిస్తూ ఇతరులపై విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసం?" అని నిలదీశారు."ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులు ఎందుకు చెల్లించలేదు?"

జీఎస్టీ, ఇతర పన్నుల చెల్లింపుల అంశాన్ని ప్రస్తావించిన చిన్ని, ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయాన్ని తప్పించుకునే ప్రయత్నాలు జరిగాయని ఆరోపించారు."ప్రజలకు నీతులు చెప్పే ముందు ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులు, జీఎస్టీ బకాయిలపై సమాధానం చెప్పాలి. బాధ్యతల నుంచి తప్పించుకుని ప్రభుత్వాన్ని విమర్శించడం సరికాదు" అని వ్యాఖ్యానించారు. "ప్రభుత్వ వ్యతిరేక విష ప్రచారాలకు నానీ కేంద్రబిందువు" అని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ చర్యలు, పెట్టుబడుల రాక, రాజధాని నిర్మాణం, పరిశ్రమల ఏర్పాటుపై ప్రజల్లో అపోహలు కలిగించేలా మాజీ ఎంపీ వ్యవహరిస్తున్నారని చిన్ని ఆరోపించారు."రాష్ట్ర ప్రభుత్వం ఏ మంచి పని చేసినా విమర్శించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, సుజనా చౌదరి, తెలుగుదేశం పార్టీ నాయకత్వం, ప్రభుత్వ విధానాలపై నిరంతరం విష ప్రచారం చేస్తున్నారు. కానీ వైఎస్ జగన్, సాక్షి మీడియా విషయంలో మాత్రం అసాధారణ మౌనం పాటిస్తున్నారు" అని విమర్శించారు."మాజీ ఎంపీ చేస్తున్న విష ప్రచారం ఎప్పటి నుంచో సాగుతోందనీ,ఇది సాధారణ రాజకీయ విమర్శ లు కాదన్నారు. ప్రజల్లో గందరగోళం సృష్టించడానికి, ప్రభుత్వంపై అనుమానాలు కలిగించడానికి చేస్తున్న ప్రణాళికాబద్ధమైన విష ప్రచారం" అని ఆరోపించారు.

### "మాట్లాడేది నానీ... మాట్లాడించేది వైసీపీ"

మాజీ ఎంపీ నానీ రాజకీయ వైఖరిపై చిన్ని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "మాట్లాడేది నానీ... మాట్లాడించేది వైసీపీ... స్క్రిప్ట్ అంతా తాడేపల్లి ప్యాలెస్ నుంచే వస్తోంది. బయటకు స్వతంత్ర నాయకుడిలా కనిపించినా, లోపల వైసీపీ అజెండానే అమలు చేస్తున్నారు" అని విమర్శించారు.

వైసీపీకి అనుకూలంగా వ్యవహరిస్తూ, తెలుగుదేశం పార్టీకి వ్యతిరేక ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తూ, నానీని లి"జగన్ రాజకీయ కోవర్ట్"లిగా అభివర్ణించారు.

### "ప్రజారాజ్యం నుంచి వైసీపీ వరకు అదే అవకాశవాదం"

గతంలో ప్రజారాజ్యం పార్టీలో చేరిన సమయంలో చిరంజీవి, పవన్ కళ్యాణ్, అల్లు అరవింద్‌లపై చేసిన వ్యాఖ్యలను గుర్తు చేసిన చిన్ని, ఇప్పుడు అదే తరహాలో ఇతరులపై ఆరోపణలు చేస్తున్నారని అన్నారు.

"ఎవరి వద్ద ఉన్నారో వారినే పొగడటం, బయటకు వచ్చిన తర్వాత వారినే విమర్శించడం ఆయన రాజకీయ చరిత్రలో కొత్త విషయం కాదు. ప్రజారాజ్యం సమయంలో ఒకలా, టీడీపీలో మరోలా, ఇప్పుడు మరోలా మాట్లాడుతున్నారు" అని అన్నారు.

### "రతన్ టాటా పేరు చెప్పుకునే అర్హత ఉందా?"

రతన్ టాటా పేరును ప్రస్తావిస్తూ, ఆయనతో ఉన్న అనుబంధాన్ని రాజకీయ ప్రచారం కోసం ఉపయోగించుకున్నారని చిన్ని ఆరోపించారు.

"గురువు అని చెప్పుకునే వ్యక్తి పేరు చెప్పుకోవడం సులభం. కానీ ఆ విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ముఖ్యం. నైతికత గురించి మాట్లాడే ముందు తన వ్యవహారాలపై ప్రజలకు సమాధానం చెప్పాలి" అని వ్యాఖ్యానించారు.

### "దమ్ముంటే ఆధారాలు చూపించండి"

తనపై జరుగుతున్న అవినీతి ఆరోపణలను పూర్తిగా ఖండించిన చిన్ని, సవాల్ విసిరారు."నేను అవినీతి చేశానని, అక్రమాలకు పాల్పడ్డానని ఒక్క ఆధారం ఉన్నా బయట పెట్టాలి. దమ్ముంటే నిరూపించాలి. నిరాధార ఆరోపణలు, సోషల్ మీడియా పోస్టులు, కల్పిత కథనాలు చెప్పడం కాదు... సాక్ష్యాధారాలతో రావాలి" అని స్పష్టం చేశారు.

### "అసత్యాల నానీ... చెప్పేదంతా కహానీ!"

మీడియా సమావేశం చివర్లో తనదైన శైలిలో మాజీ ఎంపీపై వ్యంగ్యాస్త్రాలు సంధించిన చిన్ని."అసత్యాల నానీ... చెప్పేదంతా కహానీ... ఇదే వైసీపీ గూడు పుఠాణీ అని ఎద్దేవా చేశారు. "విజయవాడ విజయ్ మాల్యా కేశినేని నానీ కాదా?" అంటూ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా సంచలనంగా మారాయి. విజయవాడ రాజకీయాల్లో "విజయవాడ విజయ్ మాల్యా" అనే వ్యాఖ్య, అలాగే "నాపై అవినీతి ఆరోపణలు చేస్తే ఆధారాలు చూపాలి" అంటూ చిన్ని విసిరిన సవాల్ రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు తెరలేపింది.

# గడువులోగా ప్రజాసమస్యలు పరిష్కరించాలి

## ప్రజాదర్బార్ లో ప్రభుత్వ చీఫ్ జీవీ ఆంజనేయులు ఆదేశం




వినుకొండ (చైతన్యరథం): ప్రజా సమస్యలను నిర్ణీత గడువులోగా వెంటనే పరిష్కరించాలని, ప్రజా దర్బార్ వేదికగా ప్రజలు సమర్పించిన ప్రతి ఒక్క అర్జీని పూర్తి చేసి ఆ విషయాన్ని వారికి తెలియజేయాలని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు అధికారులను ఆదేశించారు. వినుకొండ పట్టణంలోని చీఫ్ విప్ కార్యాలయం వద్ద ఆదివారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి నియోజకవర్గం నలుమూలల నుండి ప్రజలు పెద్దఎత్తున తరలిరావడంతో అనూహ్య స్పందన లభించింది. ఈ సందర్భంగా వివిధ వర్గాల ప్రజల నుండి గ్రామాల్లో పింఛన్లు, సైడ్ డ్రైన్లు, సిసి రోడ్లు, భూసమస్యలు, తదితర మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి మొత్తం 35 అర్జీలు వచ్చాయి. ప్రతి ఒక్కరి సమస్యను పరిశీలించిన జీవి ఆంజనేయులు, ప్రజా దర్బార్ వేదిక నుండే సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి తక్షణ ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు సుపరిపాలన, సమన్యాయం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, సంక్షేమం, అభివృద్ధిని సమాంతరంగా తీసుకెళ్తూ ప్రజా ప్రభుత్వంగా మన్ననలు పొందుతున్నామని ఆయన వివరించారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా పారదర్శక సేవలు అందించడమే ధ్యేయమని, ప్రస్తుతం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పెద్ద సంఖ్యలో సేవలు అందుబాటులోకి వచ్చాయని, ప్రజలు ఇంటి వద్ద నుంచే దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఆలోచనల ప్రకారం సేవలలో నాణ్యత, సమయపాలన కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా అధికారులు నిరంతరం అందుబాటులో ఉంటూ, నిత్యం వచ్చే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించినప్పుడే పాలనా యంత్రాంగంపై ప్రజలకు నమ్మకం కలుగుతుందని జీవి ఆంజనేయులు వెల్లడించారు. కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చీకటి పడ్డాక బయట తిరగొద్దు

## చిరుత సంచార ప్రాంత వాసులకు అధికారుల హెచ్చరిక



తిరుపతి (చైతన్యరథం): ఉపాధ్యాయనగర్ ప్రాంతంలో మధ్యాహ్నం చిరుత సంచారం స్థానికులను ఆందోళనకు గురిచేసింది.హోటల్ మారస సరోవర్ ఏరియాలో తిరిగిన చిరుత ఓ నీటి తొట్టె వద్ద ఆగింది. అందులో నీళ్లు లేకపోవడంతో తిరిగి అటవీప్రాంతంలోకి వెళ్లిపోయింది.అలాగే జీవకోనలోని బీడీకాలనీ, ఎస్‌ఎల్‌వీ నగర్‌కు సమీపంలో ఉన్న అటవీప్రాంతంలో కూడా శనివారం మధ్యాహ్నం 3గంటల ప్రాంతంలో చిరుత కన్పించడంతో స్థానికులు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు.తమ సిబ్బంది వెళ్లేలోపు అది అటవీప్రాంతంలోకి వెళ్లిపోయినట్లు రేంజ్ ఆఫీసర్ సుదర్శన రెడ్డి తెలిపారు.చిరుత సంచరించిన ప్రాంతాల్లో రాత్రివేళలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు.జనం కూడా చీకటిపడ్డాక వీలైనంత వరకూ బయటకు రావొద్దని సూచించారు.

# డొంకరాయి జలవిద్యుత్ కేంద్రంలో ఉత్పత్తి ప్రారంభం



సీలేరు (చైతన్యరథం): సీలేరు కాంప్లెక్సు పరిధిలోని డొంకరాయి జలవిద్యుత్ కేంద్రంలో ఆదివారం ఉదయం నుంచి విద్యుదుత్పత్తిని పునఃప్రారంభించినట్టు ఏపీ జెన్‌కో ఈఈ భాస్కరరావు తెలిపారు. 25 మెగావాట్ల సామర్థ్యం గల డొంకరాయి మినీ జల విద్యుత్ కేంద్రం యూనిట్‌లో తరచూ సాంకేతిక లోపాలు తలెత్తుతుండడంతో ఇంజనీరింగ్ నిపుణులు యూనిట్‌ను పరిశీలించి క్యాపిటల్ ఓవర్హాలింగ్‌కు గత ఏడాది డిసెంబరులో సూచించారు. ఈ మేరకు జెన్‌కో ఉన్నతాధికారులు ఆమోదం తెలపడంతో రూ.30 లక్షల అంచనా వ్యయంతో టెండర్ పిలవగా, అభిరామి కంపెనీ ఈ పనులను దక్కించుకుని ఈ ఏడాది జనవరి నుంచి యూనిట్ ఓవర్హాలింగ్ పనులు ప్రారంభించింది. ఈ పనులు శుక్రవారం నాటికి పూర్తికావడంతో యూనిట్‌ను మొదటిగా 24 గంటల పాటు స్పిన్నింగ్‌లో పెట్టి అన్ని మెగ్గర్ వ్యాల్యూస్ సరిపోవడంతో ఆదివారం ఉదయం నుంచి యూనిట్ ద్వారా విద్యుదుత్పత్తిని ప్రారంభించారు. 25 మెగావాట్ల సామర్థ్యం గల ఈ యూనిట్ ద్వారా క్రమేపీ పెంచుతూ 18 మెగావాట్ల వరకు విద్యుదుత్పత్తిని పునఃప్రారంభించినట్టు ఆయన తెలిపారు.

జోన్-4
(ఒంగోలు, నెల్లూరు, రాజంపేట, తిరుపతి, చిత్తూరు)
చైతన్యరథం

# క్రీడలతో మానసికోల్లాసం

## మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



మార్కాపురం (చైతన్యరథం): కందుల నారాయణరెడ్డి పొదిలి పట్టణంలోని కాలేజీ రోడ్లో జడ్పీ బాయ్స్ హై స్కూల్ లో నిర్వహిస్తున్న జాతీయస్థాయి డాక్టర్ ఎన్టీఆర్ మెమోరియల్ టెన్నిస్ వరల్డ్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ సందర్భంగా విచ్చేసి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విజేతలకు అభినందనలు తెలిపారు. పొదిలిలో జరిగిన ఎన్టీఆర్ టెన్నిస్ క్రికెట్ బాల్ జిల్లాస్థాయి పోటీలో మొదటి విజేతగా దీక్షిత క్రికెట్ క్లబ్ నిలిచింది, ద్వితీయ బహుమతి ఎల్లో ఆర్మీ, తృతీయ బహుమతి వివేకానంద కాలేజ్, నాలుగో బహుమతి ఎన్ వైసిసి టీములు నిలిచాయి. మొదటి బహుమతి లక్ష రూపాయలు, ద్వితీయ బహుమతి 75వేలు, తృతీయ బహుమతి 50వేలు, నాలుగవ బహుమతి 25వేలు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యుడు కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ తాను కూడా క్రికెట్ చిన్నప్పుడు బాగా ఆడేవాడిని ఇప్పుడు ప్రజల సేవలో ఉండి క్రికెట్ ఆడలేక పోతున్నానని కానీ క్రీడలు మానసిక ఉత్సాహాన్ని ఇస్తాయని విజేతలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొదిలి పట్టణ మండల తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పేద కుటుంబానికి భరోసాగా కావలి ఎమ్మెల్యే

కావలి (చైతన్యరథం): రూరల్ మండలం, తాళ్లపాలెం గ్రామానికి చెందిన నువ్వూరు అరుణమ్మ గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. శస్త్రచికిత్సకు సుమారు రూ.5 లక్షల వరకు ఖర్చవుతుందని వైద్యులు సూచించడంతో, ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఆమె కుటుంబ సభ్యులు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డిని ఆశ్రయించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యేఎల్‌వోసీ ద్వారా రూ.2,24,100/- ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయించారు. కావలి ఎమ్మెల్యే కార్యాలయంలో ఆ సహాయ పత్రాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు.

# కోవూరు తీరంలో రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు

## గంగా సరస్వతి పురస్కారాల ప్రదానంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి వెల్లడి




కోవూరు (చైతన్యరథం): నియోజకవర్గంలోని తీరప్రాంత ప్రజల కోసం ఒక రెసిడెన్షియల్ స్కూల్ మంజూరుకు ప్రయత్నం చేస్తున్నామని కోవూరు శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి వెల్లడించారు. నెల్లూరు, తిరుపతి, ప్రకాశం, బాపట్ల జిల్లాల మత్స్యకార సామాజిక వర్గంలో 10వ తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గంగా సరస్వతి పురస్కారం కమిటీ ఆధ్వర్యంలో బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం ఆదివారం నెల్లూరు రూరల్ పరిధి లోని కళ్యాణ మండలంలో వేడుకగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోవూరు నియోజకవర్గ శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ,ఎమ్మెల్సీ బీద రవిచంద్ర తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డితో కలిసి పాల్గొని విద్యార్థులకు బహుమతి పురస్కారాలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మత్స్యకార సోదరులు అంటే నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి గాని, తనకు గాని చాలా మక్కువ అన్నారు. ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహించడంలో తాము ఎప్పుడూ ముందుంటామన్నారు. మత్స్యకార కుటుంబాల్లో ప్రతిభ గల విద్యార్థులను గుర్తించి వాళ్ళని ప్రోత్సహించి ఉజ్వల భవిష్యత్తు కోసం శ్రీ గంగా సరస్వతి పురస్కారం కమిటీ చేస్తున్న కార్యక్రమం అభినందనీయమన్నారు. సమాజంలో ప్రతి మనిషి సేవా భావం అలవర్చుకోవాలన్నారు. నాలుగు జిల్లాలోని సుమారుగా 150 మంది ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహించడం ఎంతో శు భ పరిణామన్నారు .పదో తరగతిలో ప్రతిభ చూపిన ప్రతి విద్యార్థికి శు భాభినందనలు తెలుపుతున్నామన్నారు. విద్యార్థులందరూ రాబోవు రోజుల్లో బంగారు భవిష్యత్తుతో అడుగులు వేయాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. దేశ అభివృద్ధి అంతా యువత చేతుల్లోనే ఉందని, ప్రస్తుత రోజుల్లో వారికి ఎన్నో అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మత్స్యకార కుటుంబాల్లో విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడాలని, ప్రతి బిడ్డను తల్లిదండ్రులు తప్పనిసరిగా బడికి పంపాలని కోరారు. విద్యార్థి దశలో పిల్లలు చెడు దారి పట్టకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు వహించాలి అన్నారు. చదువు, ఉద్యోగం అనేది కేవలం జీవనం మాత్రమే. జీవితం వేరు. మనకు ఈ జీవితాన్ని ఇచ్చిన తల్లిదండ్రులను పిల్లలు ఎప్పటికీ మరువకూడదు. విద్యార్థి దశలో పిల్లలు చెడుదారి పట్టకుండా తల్లిదండ్రులు నిరంతరం అండగా ఉంటూ జాగ్రత్తలు వహించాలి. ముఖ్యంగా సోషల్ మీడియాను కేవలం అవసరమైన జ్ఞానం కోసమే వాడుకోవాలి తప్ప, దానికి బానిసలై జీవితాలను పాడుచేసుకోకూడదన్నారు. అన్ని వేళల్లో పిల్లలకు తల్లిదండ్రులు అండగా ఉండాలన్నారు. విద్యార్థులలో నిరాశ నిస్పృహ ఉండకూడదన్నారు. విద్యార్థులు వారి తల్లిదండ్రుల గురించికూడా ఆలోచించాలన్నారు..మత్స్యకార కుటుంబాల్లో పిల్లల చదువుల కోసం ఎలాంటి సహాయ సహకారాలు అందించడానికైనా తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఒంగోలులో నూతనంగా నిర్మిస్తున్న పార్లమెంట్ టీడీపీ కార్యాలయం పనులను పరిశీలిస్తున్న కనిగిరి శాసనసభ్యులు ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పార్టీ నాయకులు

# ఆగస్టులో పొట్టేపాలెం కలుజు మీద బ్రిడ్జి ప్రారంభోత్సవం

## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి



నెల్లూరు రూరల్ (చైతన్యరథం): నియోజకవర్గ పరిధిలోని పొట్టేపాలెం నందు 5 కోట్ల 60 లక్షల రూపాయలతో జరుగుతున్న పొట్టేపాలెం కలుజు పై బ్రిడ్జి నిర్మాణ పనులను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పరిశీలించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని పొట్టేపాలెం కలుజు మీద శాశ్వతంగా బ్రిడ్జి నిర్మాణం చపట్టామన్నారు. దశాబ్దాల కల పొట్టేపాలెం కలుజు మీద బ్రిడ్జి సమస్యను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పరిష్కారం చుపామన్నారు. నాణ్యతా ప్రమాణాలతో శరవేగంగా పనులు సాగుతున్నాయన్నారు. ఆగస్టు నెలలో పొట్టేపాలెం కలుజు మీద బ్రిడ్జి ప్రారంభించి, ప్రజలకు అందుబాటులోకి తీసుకొసామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రివర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్, యువనేత, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఆశీస్సులతో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 700 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. శంకుస్థాపన చేసిన ప్రతీ అభివృద్ధి పనిని పర్యవేక్షించి నిర్ణీత సమయంలో పూర్తి చేసి ప్రజలకు అందించామన్నారు. స్థానికంగా ప్రజలకు ఏ సమస్య ఉన్న డివిజన్ నాయకులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలి. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పై కార్యక్రమంలో శ్రీ వేదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ ఇందుపూరు అచ్యుత్ రెడ్డి, ఎంపీటీసీ నేరెళ్ల నారాయణ, నెల్లూరు రూరల్ మండల టిడిపి బీసీ సెల్ అధ్యక్షుడు కందల హరి యాదవ్, టిడిపి నాయకులు నేరెళ్ల బాలకృష్ణ, ముత్యాల సుబ్రహ్మణ్యం, రియాజ్, ఫిరోజ్, నరసయ్య, సురేష్, సి.హెచ్. సురేష్ రెడ్డి, అశోక్ రెడ్డి, నావాజ్, మల్లి, వెంకటరమణయ్య, అశోక్, గోపి, శ్రీనాథ్, బాబు, ఎన్. శ్రీనయ్య, ఎన్. నరసయ్య, నరసింహ ఆచారి, మల్లయ్య, శివయ్య ఆచారి, ఏం. వెంకటేశ్వర్లు, యు.శివ, వై. అనిల్, షేక్.అలియాస్, షేక్ షఫీ, జయచంద్ర, యు.వెంకటేశ్వర్లు, వెంకయ్య, రాజేంద్ర, రాజేష్, పారా శ్రీనయ్య, మహీంద్ర, చెంచయ్య, వసంత రావు, శివ, ఏడుకొండలు, దొడ్ల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యా సంస్థల్లో అత్యుత్తమ బోధన

## రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖామాత్యులు ఎస్.సవిత



పెనుకొండ (చైతన్యరథం): విద్యతోనే అన్ని రంగాల్లోనూ అందలానికి చేరుకోగలమని, సామాజిక, రాజకీయ గుర్తింపూ లభిస్తుందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖామాత్యులు ఎస్.సవిత తెలిపారు. తన తండ్రి పేరు మీద ఏర్పాటు చేసిన ఎస్ఆర్ఆర్ ట్రస్ట్ ద్వారా పేదల విద్యకు ప్రోత్సాహిస్తున్నామన్నారు. పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివి టెన్త్, ఇంటర్ లో అత్యుత్తమ మార్కులు సాధించిన కురుబ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలను మంత్రి సవిత అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యతోనే అన్ని విధాలా గుర్తింపు లభించడమే కాకుండా పేదరికాన్ని సులభంగా అధిగమించొచ్చునన్నారు. తన తండ్రి, మాజీ మంత్రి ఎస్.రామచంద్రారెడ్డి పేరు మీద ఎస్ఆర్ఆర్ ట్రస్ట్ స్థాపించి విద్యలో రాణిస్తున్న పేద విద్యార్థులకు ప్రోత్సాహమిస్తున్నామన్నారు. ఏటా ప్రతిభ పురస్కారాలు అందజేస్తున్నామన్నారు. విద్యార్థులకు మార్కులే ముఖ్యం కాదని, నైతిక విలువలు ఎంతో అవసరమని స్పష్టం చేశారు. కురుబలు విద్యతో పాటు అన్ని రంగాల్లోనూ రాణించాలని మంత్రి సవిత ఆకాంక్షించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి విద్యా రంగం గాడిన పడిందని మంత్రి సవిత తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, గురుకులాల్లో ఆయా సబ్జెక్టుల్లో నిష్ణాణులతో అత్యుత్తమ బోధన అందిస్తున్నారన్నారు. సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనంతో కూడిన పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ఎందరు విద్యార్థులుంటే అందరికీ రూ.15 వేల చొప్పున అందజేస్తున్నామన్నారు. ఎంజేపీ గురుకులాల్లో చదివే విద్యార్థులకు విద్యా బోధనతో పాటు క్రీడల్లోనూ రాణించేలా స్పోర్ట్స్ కిట్లు, ట్రాక్ షూట్లు కూడా ఇస్తున్నామన్నారు. హాస్టళ్లు, గురుకులాల్లో ఆర్వో ప్లాంట్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మంత్రి నారా లోకేశ్ వంద రోజుల ప్రణాళికతో ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివే విద్యార్థులు టెన్త్, ఇంటర్ లో అత్యుత్తమ ఫలితాలు సాధించారన్నారు. కార్పొరేట్, ప్రైవేటు విద్యా సంస్థల కంటే అత్యధిక ఫలితాలు సాధించారనన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో రక్షణతో కూడిన అత్యుత్తమ బోధన అందిస్తున్నారని మంత్రి సవిత తెలిపారు.

### రూ.36 లక్షల నగదు పురస్కారాలు

తన తండ్రి పేరు మీద ఏర్పాటు చేసిన ఎస్ఆర్ఆర్ ట్రస్ట్ ద్వారా రాయలసీమకు చెందిన 84 మంది కురుబ, కురుమ, కురవ విద్యార్థులకు రూ.36 లక్షల నగదు పురస్కారాలకు మంత్రి సవిత అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదవి, టెన్త్ లో 580 మార్కులు సాధించిన 26 మంది విద్యార్థులకు రూ.25 వేల చొప్పున రూ. 6.50 లక్షల నగదు పురస్కారాల అందజేశారు. ఇంటర్ లో 950 మార్కులు సాధించిన 59 మంది విద్యార్థులకు రూ. 50 వేల చొప్పున రూ.29.50 లక్షలు అందజేశారు. ఇంజనీరింగ్ చదివే విద్యార్థులకు ల్యాప్ ట్యాప్ లు కూడా అందజేస్తున్నామన్నారు.

తన తండ్రికి విద్య అంటే ఎంతో మక్కువని, అన్ని దానాల్లో కంటే విద్యాదానం గొప్పదని భావించేవారని, అందుకే ఆయన పేరు మీద చదువులో రాణించే పేద విద్యార్థులకు ప్రోత్సహిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. అంతకుముందు తల్లిదండ్రులు దైవ స్వరూపాలని పేర్కొంటూ, విద్యార్థులతో మంత్రోచ్ఛరణాల తమను కన్నవారి కాళ్లు కడిగించారు. ప్రతిభ పురస్కారాల ప్రదానం అనంతరం విద్యార్థులతో కలిసి మంత్రి సవిత భోజనం చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురబ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, రాష్ట్ర కురబ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రామకృష్ణ, విద్యార్థులు, వారి తల్లింద్రులు, కూటమి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పకడ్బందీగా ఎస్సైఆర్ ప్రక్రియ అమలు

కర్నూలు (చైతన్యరథం): స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన (సర్) ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని కర్నూలు అసెంబ్లీ నియోజిక వర్గం రిటర్నింగ్ అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు సూచించారు. 'సర్'పై పవర్ ప్రెజెంటేషన ద్వారా అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 15 నుంచి బూత లెవెల్ ఆఫీసర్లు ఇంటింటికి వెళ్లి 'సర్' కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ ఆర్‌జీవీ కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్‌కు మార్‌రెడ్డి, తహసీల్దారు రవికుమార్, డిప్యూటీ తహసీల్దారు ధనుంజయ, మేనేజర్ జునైద్, సూపరింటెండెంట్ రామకృష్ణ, రాజకీయపార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.




# మానవ సేవే మాధవ సేవనే భావన అందరిలో పాదుకోవాలి

## గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి




గుంటూరు (చైతన్యరథం): మనిషి జీవితంలో ఎంత ఆస్తి సంపాదించినా, ఎంత ఉన్నత స్థాయికి చేరుకున్నా నిజమైన తృప్తి మాత్రం సేవ ద్వారానే లభిస్తుందని, మానవ సేవే మాధవ సేవ అనే భావనను ప్రతి ఒక్కరూ ఆచరించాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు. ఆదివారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గములోని శుభం కన్వెన్షన్ హాల్, మస్తాన్ దర్గా ప్రక్కన గుంటూరు కోవిడ్ ఫైటర్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళా సాధికారత కోసం ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమానికి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి ముఖ్య అతిథిగా హాజరయ్యి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... కోవిడ్ ఫైటర్స్ ట్రస్ట్ సభ్యులు సమాజానికి చేస్తున్న సేవలు అసాధారణమని కొనియాడారు. కుటుంబ సభ్యులు లేని అనాథ మృతదేహాలకు గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించడం వంటి మహోన్నత కార్యక్రమాలు చేపడుతూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రశంసించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలకు ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటారని పేర్కొన్నారు. గత ఏడాది కాలంగా కోవిడ్ ఫైటర్స్ సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను తాను పరిశీలిస్తున్నానని తెలిపారు. అంత్యక్రియల అనంతర కార్యక్రమాలు నిర్వహించేందుకు స్మశాన వాటికల సమీపంలో అవసరమైన సౌకర్యాలతో ప్రత్యేక స్థలం ఏర్పాటు చేసే అంశాన్ని మున్సిపల్ అధికారులతో చర్చిస్తున్నామని వెల్లడించారు. వివిధ కమ్యూనిటీల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మూడు ప్రాంతాల్లో ఇలాంటి సౌకర్యాల ఏర్పాటు



కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా కోవిడ్ ఫైటర్స్ సంస్థకు ప్రత్యేక వాహనం అవసరమని వారు కోరిన నేపథ్యంలో, దాతల సహకారంతో వచ్చే ఆరు నుంచి ఏడు నెలల్లో ప్రత్యేక వాహనం సమకూర్చేందుకు తనవంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఇంటి గడప దాటి ఆత్మవిశ్వాసంతో ముందుకు రావడమే సాధికారతకు తొలి అడుగని అన్నారు. ప్రభుత్వాలు అవకాశాలు కల్పించినా, మహిళలు తమలోని భయాలు, సంకోచాలను అధిగమించి ముందుకు రావాలని సూచించారు. ఈ శిక్షణ పొందుతున్న మహిళలు ఇప్పటికే విజయానికి తొలి అడుగు వేశారని అభినందించారు. టైలరింగ్ అనేది కేవలం నాలుగు కుట్లు వేయడం మాత్రమే కాదని, వృత్తిలో నైపుణ్యం, నిబద్ధత, ప్రొఫెషనలిజం ఉండాలని సూచించారు. మారుతున్న ఫ్యాషన్ ట్రెండ్స్‌కు అనుగుణంగా తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకుని, గుంటూరులోనే ఉత్తమ టైలర్లుగా గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్న కోవిడ్ ఫైటర్స్ ట్రస్ట్ సభ్యులు సహకరిస్తున్న దాతలను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు.









# సిడ్నీలో కన్నులపండుగలా మినీ మహానాడు



- ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ అప్పలనాయుడు
- ఎన్టీఆర్ సేవలను స్మరించుకున్న ఎన్నారై టీడీపీ సభ్యులు
- కార్యక్రమంలో భారీగా పాల్గొన్న తెలుగు కుటుంబాలు
- కూటమి ప్రభుత్వంలో రాష్ట్రానికి మంచిరోజులు: కలిశెట్టి
- రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపు

సిడ్నీ (ఆస్ట్రేలియా): ఆస్ట్రేలియా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సిడ్నీ మహానగరంలో మినీ మహానాడు, అన్న ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు సిడ్నీ నుంచే కాకుండా కాన్‌బెర్రా, న్యూక్యాజిల్ నగరాల నుంచి కూడా తెలుగు వారు భారీ సంఖ్యలో తరలివచ్చారు. విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఉత్సాహభరితంగా సాగిన ఈ వేడుకల్లో చిన్నారులు, పెద్దలు సాంస్కృతిక ప్రదర్శనలతో ఆహుతులను అలరించారు. కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ నటుడిగా, నాయకుడిగా ఎన్టీఆర్ చేసిన సేవలు, ముఖ్యమంత్రిగా చేపట్టిన సంస్కరణలను గుర్తుచేస్తూ ఎన్టీఆర్ లాంటి మహోన్నత మనిషి యుగానికి ఒక్కరే పుడతారని కొనియాడారు. అయన తెలుగు జాతికే కాకుండా యావత్ భారతదేశానికే గర్వకారణమని కొనియాడారు.

**ఎన్నారై టీడీపీ ప్రజా వేదిక ఏర్పాటు**

కూటమి ప్రభుత్వంతో రాష్ట్రానికి మంచిరోజులు వచ్చాయని.. చంద్రబాబు, లోకేష్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రగతిపథంలో దూసుకెళుతోందని పేర్కొన్నారు. విదేశాల్లో నివసిస్తున్న తెలుగు ప్రజలతో నిరంతర సంబంధాలు కొనసాగించేందుకు, వారి సూచనలు, సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు ఎన్నారై టీడీపీ ప్రజా వేదికను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు కుటుంబాలు రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. లోకేష్ నాయకత్వాన్ని ప్రశంసిస్తూ స్వర్గీయ ఎన్టీఆర్ పౌరుషం, ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టి, నందమూరి బాలకృష్ణ సేవాస్ఫూర్తి కలగలిసి లోకేష్‌లో కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. యువతకు ఆదర్శంగా నిలుస్తూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే సమర్థ నాయకుడిగా ఆయన ఎదుగుతున్నారని ప్రశంసించారు. అదే సమయంలో ప్రతిపక్ష నాయకులకు కూడా సూచనలు చేస్తూ అభివృద్ధి రాజకీయాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం పురోగతి దిశగా సాగుతోందని, నారా లోకేష్‌కి ఐదు కోట్ల మంది ఆంధ్రుల ఆశీస్సులు, ప్రధాని నరేంద్ర మోదీ మద్దతు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ సహకారం ఉన్నాయని గుర్తు చేశారు.







**ప్రపంచస్థాయి రాజధాని అమరావతి**

అమరావతి అభివృద్ధి గురించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు కలల రాజధాని అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని చెప్పారు. ఆస్ట్రేలియాలోని సిడ్నీ నగరం తరహాలో ఆధునిక సౌకర్యాలు, అంతర్జాతీయ ప్రమాణాలతో అమరావతిని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు. ఈ నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఎన్నారై తెలుగు కుటుంబసభ్యులు అమరావతి, ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్, డెవలప్‌మెంట్ ఆంధ్రప్రదేశ్, విజనరీ ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడంలో ప్రతిఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని కోరారు.

**రక్తదానం అభినందనీయం**

తెలుగుదేశం ఆస్ట్రేలియా అధ్యక్షుడు విజయ్ చెన్నుపాటి మాట్లాడుతూ మహనీయుడు ఎన్టీఆర్ జన్మదినం వేల మంది అభిమానుల సమక్షంలో జరుపుకోవటం గర్వంగా ఉందన్నారు. ఈ ప్రత్యేక సందర్భంలో రక్తదానం చేసిన తెలుగుదేశం ఆస్ట్రేలియా కుటుంబసభ్యులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. వేడుక సజావుగా సాగేందుకు సహకరించిన వాలంటీర్లకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు సభకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నందమూరి బాలకృష్ణ సమక్షంలో స్వర్గీయ ఎన్టీఆర్ చిరస్మరణీయ సినీ గీతాలకు చిన్నారులు అద్భుత నృత్య ప్రదర్శనలు నిర్వహించి ప్రేక్షకులను అలరించారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే ఈ కార్యక్రమాలు సభికుల ప్రశంసలు అందుకుని రంజిపజేశాయి.




**ఎన్టీఆర్ అవార్డుల ప్రదానం**

అనంతరం ఆస్ట్రేలియాలో వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన తెలుగువారిని గుర్తించి ఎన్టీఆర్ అవార్డులతో సత్కరిస్తున్న తెలుగుదేశం ఆస్ట్రేలియా విభాగం 2026 సంవత్సరానికి సిడ్నీ తెలుగు సమాజానికి చిరపరిచితులైన ప్రముఖ సామాజికవేత్త కోనేరు మురళీకృష్ణకి అవార్డు ప్రదానం చేసింది. అలాగే విద్య, కళలు, సాంస్కృతిక రంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎన్టీఆర్ అవార్డులు ప్రదానం చేసి సత్కరించారు. యువతలో ప్రతిభను ప్రోత్సహిస్తూ ఎన్టీఆర్ గారి ఆశయాలను భావితరాలకు చేరవేసే లక్ష్యంతో ఈ అవార్డులను అందజేశారు. కార్యక్రమం చివరిలో అందరూ కలిసి జై హింద్-జై తెలుగుదేశం నినాదాలతో సభను విజయవంతంగా ముగించారు. ఈ కార్యక్రమంలో ఆస్ట్రేలియా టిడిపి నేతలు సతీష్ గద్దె, శశి ఆలపాటి, శ్రీనివాస్ పల్లపోతు, శ్యామ్ కోడూరి, వెంకటేష్ ఎనికేపాటి, రామకృష్ణ ముత్తవరపు, అనిల్ సూరపనేని, రవి కొడాలి, అజిత్ వీరపునేని, సుభాష్ నిమ్మగడ్డ, ప్రసాద్ మందలపు, రఘు బలుసు తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచానికి పరిష్కారాల కేంద్రంగా భారత్



- ఫ్రాన్స్ పర్యటనలో ప్రధాని నరేంద్ర మోదీ
- నైస్ నగరంలో ఇన్నోవేట్స్ కార్యక్రమం
- అధ్యక్షుడు మెక్రాన్‌తో కలిసి ప్రారంభం

ఫ్రాన్స్: విదేశీ పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ ఫ్రాన్స్‌లోని నైస్ నగరంలో ఆదివారం నిర్వహించిన భారత్ ఇన్నోవేట్స్ కార్యక్రమాన్ని ఆ దేశ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. ప్రపంచానికి పరిష్కారాల కేంద్రంగా భారత్ ఎదుగుతోందని వ్యాఖ్యానించారు. 21వ శతాబ్దంలో భారత్ వేగంగా పురోగతి సాధిస్తోందని, దేశంలో స్టార్టప్ విప్లవం కొనసాగుతోందన్నారు. యువత సరికొత్త ఆలోచనలతో మానవాళి ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారాలు కనుగొనే దిశగా కృషి చేస్తోందన్నారు. ఆ ఆవిష్కరణలను ప్రపంచ వేదికపై నిలబెట్టడమే ఈ కార్యక్రమం లక్ష్యమని మోదీ చెప్పుకొచ్చారు. 'నేటి యువ పారిశ్రామికవేత్తలు భారత భవిష్యత్తుకు ప్రతీక. వారి ఆత్మవిశ్వాసం, సృజనాత్మక శక్తి నవ భారతానికి అద్దం పడుతున్నాయి. గ్రామీణ జీవితాన్ని కృత్రిమ మేధ ద్వారా మార్చేలా అనేక స్టార్టప్‌లు పనిచేస్తున్నాయి' అని మోదీ తెలిపారు. భారత్, ఫ్రాన్స్ సంబంధాలు వ్యూహాత్మక ప్రయోజనాలకు మాత్రమే పరిమితం కాదన్న మోదీ.. ఉమ్మడి



దృక్పథం, విలువలు, ఆవిష్కరణలు, ప్రేరణలపై ఆధారపడి ఉన్నాయని పేర్కొన్నారు. అంతర్జాతీయ సౌర కూటమి, కృత్రిమ మేధ రంగం, భద్రత, సుస్థిరాభివృద్ధి వంటి అంశాల్లో ఇరు దేశాలు కలిసి ప్రపంచ సవాళ్లకు పరిష్కారాలు వెతుకుతు న్నాయన్నారు. ఇదే వేదికపై ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ మాట్లాడుతూ ప్రపంచ ఆవిష్కరణల రంగంలో భారత్ కీలక శక్తిగా ఎదుగుతోందని ప్రశంసించా రు. 140 కోట్ల జనాభాతో కూడిన భారత్.. విద్య, పరిశోధన, సాంకేతిక శిక్షణ రంగాల్లో భారీగా పెట్టుబడులు పెడుతోందన్నారు. ఏటా 10 లక్షల మందికి పైగా ఇంజినీర్లను తయారుచేస్తూ ప్రపంచ సాంకేతిక అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని చెప్పారు. అంతరిక్ష రంగంలోనూ భారత్ సాధించిన విజయాలు.. ఆ దేశ సామర్థ్యానికి నిదర్శనమన్నారు. ఫ్రాన్స్‌లో తొలిసారిగా భారత్ వెలుపల 'భారత్ ఇన్నోవేట్స్' కార్యక్రమం నిర్వహించడం గౌరవంగా ఉందని మెక్రాన్ వ్యాఖ్యానించారు.

# మధ్యప్రదేశ్‌లో రైలు ప్రమాదం

- పాతాళ్‌కోట్ ఎక్స్‌ప్రెస్ ఢీకొని నలుగురి మృతి

మధ్యప్రదేశ్: మధ్యప్రదేశ్‌లోని హేతమ్‌పుర్ రైల్వేస్టేషన్ సమీపంలో ఆదివారం ఘోర రైలు ప్రమాదం చోటుచేసుకుంది. పాతాళ్‌కోట్ ఎక్స్‌ప్రెస్ ఢీకొనడంతో నలుగురు ప్రయాణికులు మృతిచెందారు. మృతుల్లో ముగ్గురు మహిళలు, ఒక చిన్నారి ఉన్నారు. ఈ ఘటనలో పలువురు గాయపడగా, కొందరి పరిస్థితి విషమంగా ఉంది. సమాచారం అందుకున్న వెంటనే రైల్వేపోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

**అసలు ఏం జరిగిందంటే..**

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖజురహో–ఉదయ్‌పూర్ సిటీ ఎక్స్‌ప్రెస్‌లో మంటలు చెలరేగినట్లు మొదట ప్రచారం జరిగింది. దీంతో భయాందోళనకు గురైన కొందరు ప్రయాణికులు అత్యవసరంగా చైన్ లాగడంతో రైలు ఆగిపోయింది. రైలు నిలిచిన తర్వాత పలువురు ప్రయాణికులు హడావుడిగా బోగీల



నుంచి దిగి పక్కనున్న పట్టాలపైకి వెళ్లారు. అదే సమయంలో ఆ ట్రాక్‌పై వేగంగా వస్తున్న పాతాళ్‌కోట్ ఎక్స్‌ప్రెస్ వారిని ఢీకొట్టడంతో ఈ విషాద ఘటన జరిగింది. ఈ ఘటనలో గాయపడిన వారిని సమీప ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. కొంతమంది పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. ప్రమాదం అనంతరం రైల్వేట్రాక్‌పై రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేసి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఉదయ్‌పూర్ సిటీ ఎక్స్‌ప్రెస్‌లో నిజంగా మంటలు చెలరేగాయా లేదా అనే అంశంపై కూడా రైల్వేశాఖ విచారణ చేపట్టింది. ఈ దుర్ఘటనతో హేతమ్‌పుర్ పరిసర ప్రాంతాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి.



# చిన్న తప్పులకూ ఉద్యోగ బహిష్కరణ సరికాదు

**-సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు**

ఢిల్లీ: ఉద్యోగులపై క్రమశిక్షణా చర్యలకు సంబంధించి సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఉద్యోగి చేసిన చిన్నతప్పులకు ఉద్యోగం నుంచి తొలగించడం అనేది అత్యంత కఠినమైన శిక్ష అని తెలిపింది. తీవ్రమైన దుష్ప్రవర్తన నిరూపితమైతేనే ఉద్యోగ బహిష్కరణ శిక్ష వేయాలని పేర్కొంది. చిన్నచిన్న తప్పులకు ఉద్యోగం నుంచి తీసేయడం అన్యాయమని చెప్పింది. ఉద్యోగి చేసిన తప్పు తీవ్రత, దాని ప్రభావం, పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని శిక్ష విధించాలని న్యాయస్థానం సూచించింది. 'శిక్ష అనేది చేసిన తప్పుకు తగినట్లుగా ఉండాలి' అని సుప్రీంకోర్టు పేర్కొంది. ఉద్యోగిపై ఉన్న ఆరోపణల తీవ్రత ఆధారంగా మాత్రమే క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని, ప్రతి తప్పుకు ఉద్యోగ బహిష్కరణే పరిష్కారం కాదని ధర్మాసనం అభిప్రాయపడింది. క్రమశిక్షణా అధికారులు నిర్ణయాలు తీసుకునే సమయంలో న్యాయం, మానవత్వం రెండింటి మధ్య సమతుల్యత పాటించాలని సుప్రీంకోర్టు సూచించింది. ఉద్యోగి భవిష్యత్తు, కుటుంబ పరిస్థితులు తదితర అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొంది. ఈ వ్యాఖ్యలు ప్రభుత్వ, ప్రైవేటు రంగ ఉద్యోగులకు సంబంధించిన క్రమశిక్షణా చర్యల విషయంలో మార్గదర్శకంగా నిలిచే అవకాశం ఉందని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# మహారాష్ట్రలో బావిలో పడిన వ్యాన్

- 14 మంది మృత్యువాత

మహారాష్ట్ర: మహారాష్ట్రలోని పండరీపూర్ సమీపంలో ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. భక్తులను తీసుకెళ్తున్న ఓ వ్యాన్ అదుపుతప్పి వ్యవసాయ బావిలో పడిపోవడంతో 14 మంది అక్కడికక్కడే మృతిచెందారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భక్తులు పండరీపూర్ దర్శనానికి వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతోనే ఈ ప్రమాదం జరిగి నట్లు తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలానికి చేరుకున్న రెస్క్యూ బృందాలు సహాయక చర్యలు చేపట్టాయి. బావిలో చిక్కుకున్న వారిని బయటకు తీసేందుకు గజ ఈతగాళ్లు, అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఇప్పటికే 14 మంది మృతదేహాలను వెలికితీసినట్లు అధికారులు తెలిపారు. మరికొందరి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రమాదానికి గల పూర్తి



కారణాలపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బావిలో నీరు ఎక్కువగా ఉండటంతో రక్షణ చర్యలు కష్టంగా మారినట్లు సమాచారం. ప్రమాద సమయంలో వాహనంలో మొత్తం ఎంతమంది ఉన్నారనే విషయంపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. ఈ ఘటనతో పండరీపూర్ ప్రాంతంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. భక్తుల మృతి పట్ల స్థానికులు, అధికారులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

**అఖిలేష్ యాదవ్ కుమార్తెపై ట్రోలింగ్..**

# ఎఫ్ఐఆర్ నమోదుకు యోగి ఆదేశం

లక్నో: సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ కుమార్తె అదితి యాదవ్‌పై కొందరు తప్పుడు, అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడం, సామాజిక మాధ్యమాల్లో ట్రోలింగ్ చేయడంపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్ర అభ్యంతర వ్యక్తం చేశారు. సమాజంలో ఎవరి ఆడపి ల్లపైనా ఒకటేనని, వారిని ఇలాంటి నీచమైన బహిరంగ చర్చల్లోకి లాగకూడదని అన్నారు. యూపీలోని



అంజాం గఢ్‌లో రూ.955 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను యోగి ఆదిత్యనాథ్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడకూతుళ్లపై అభ్యంతరకర వ్యాఖ్యలను అనుమతించే ప్రసక్తే లేదని అన్నారు. 'సామాజిక మాధ్యమాల్లో ఇటీవల సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ కుమార్తెపై కొందరు వ్యక్తులు అనుచిత వ్యాఖ్యలు చేయడం చూశాను. వారిపై తక్షణమే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఆదేశించాను' అని యోగి ఆదిత్యనాథ్ చెప్పారు. ఆడపిల్లలు, సీనియర్ సిటిజన్లను కించపరచేలా సమాజ్‌వాదీ పార్టీ కార్యకర్తలు వ్యవహరిస్తుండటంపై కూడా యోగి ఆదిత్యనాథ్ చురకలు వేశారు.

# భారత్ డీఎన్ఏలోనే 'ఆవిష్కరణ'

◆ 'రిఫార్మ్ ఎక్స్‌ప్రెస్' పరుగు ఆగదు
◆ ఫ్రాన్స్‌లో 'భారత్ ఇన్నోవేట్స్' కార్యక్రమంలో ప్రధాని మోదీ

ఆవిష్కరణ అనేది భారత డీఎన్ఏలోనే ఉందని ప్రధాని నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. సుస్థిర భవిష్యత్తు, ప్రపంచం మేలు కోసం భారత్ ఆవిష్కరణలు చేస్తోందన్నారు ఫ్రాన్స్ పర్యటనలో భాగంగా నీస్ నగరంలో నిర్వహించిన 'భారత్ ఇన్నోవేట్స్' కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. భారత్-ఫ్రాన్స్ భాగస్వామ్యాన్ని ఆయన ప్రశంసించారు. రెండు దేశాలు ఉమ్మడి విలువలు, ఉమ్మడి ప్రయోజనాలతో సత్సంబంధాలు కొనసాగిస్తున్నాయని చెప్పారు. భారత్-ఫ్రాన్స్ భాగస్వామ్యం భద్రత నుంచి స్థిరమైన అభివృద్ధి వరకు విస్తరించిందని ప్రధాని మోదీ అన్నారు.ప్రస్తుతం ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థ భారతే. ఈ 'రిఫార్మ్ ఎక్స్‌ప్రెస్' ఆగదు. ఇది కొనసాగుతూనే ఉంటుంది. మా దేశంలో 2 లక్షలకు పైగా స్టార్టప్‌లు ఉన్నాయి. ఇవి దేశంతోపాటు ప్రపంచ ఆర్థిక వ్యవస్థకూ బలాన్నిస్తున్నాయి. మా దేశం ఆవిష్కరణలను వినియోగించుకునే దేశం మాత్రమే కాదు.. ఆ రంగానికి సహకారం అందించేదిగానూ ఆవిర్భవించిందని మోదీ పేర్కొన్నారు. స్టార్టప్ల సంఖ్య కూడా పెరుగుతూనే ఉంటుంది.



### స్థిరమైన భవిష్యత్తు కోసం..

ప్రపంచం కోసం సాంకేతికను అభివృద్ధి చేయండి. భారత్ వేగంగా, విస్తృతస్థాయిలో ఆవిష్కరణలు చేస్తోంది. స్థిరమైన భవిష్యత్తు కోసం ఆవిష్కరణలు చేస్తోంది. ప్రపంచం మొత్తానికి ఉపయోగపడే ఆవిష్కరణలు చేస్తోంది. సాంకేతికత, ఆవిష్కరణలు, విధానాలు అన్నీ మనుషుల అవసరాలు, సంక్షేమం, జీవన నాణ్యతను మెరుగుపరచడాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని చేస్తున్నాం. ఆవిష్కరణ అనేది భారత్ డీఎన్ఏలోనే ఉంది. గత 12 ఏళ్లలో భారత్ బలమైన ఆవిష్కరణవ్యవస్థను నిర్మించింది. భారత్-ఫ్రాన్స్ మధ్య ప్రత్యేక భాగస్వామ్యం ఉంది. ఇందులో నమ్మకం, ఆవిష్కరణ, స్ఫూర్తి, ఉమ్మడి దార్శనికత ఉన్నాయి.భారత్ యువ ఆవిష్కర్తలు మానవాళి మొత్తానికి ఉపయోగపడే వాటిని కనుగొంటున్నారని ప్రధాని మోదీ చెప్పారు.

### భారత్ పై మెక్రాన్ ప్రశంసలు

ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ మాట్లాడుతూ.. 'మేక్ ఇన్ ఇండియా'కార్యక్రమాన్ని ప్రశంసించారు. తమ దేశం కూడా వివిధరంగాల్లో ఇందులో భాగస్వామిగా ఉందన్నారు. భారత్‌ను 'ఆవిష్కరణల దేశం'గా పేర్కొన్నారు. ఏఐ, వాతావరణ మార్పుల వంటి కీలక రంగాల్లో ఇరుదేశాల మధ్య దృఢమైన భాగస్వామ్యం ఉందనిచెప్పారు. పౌర అణుశక్తిరంగంలో ద్వైపాక్షిక సహకారాన్ని విస్తరించుకోవడానికి ఆస్కారం ఉందన్నారు.భారత్ తమదేశంలో నిర్వహించిన తొలి 'భారత్ ఇన్నోవేట్స్' కార్యక్రమానికి ఆతిథ్యం ఇవ్వడాన్ని గౌరవంగా భావిస్తున్నామని చెప్పారు. భారత్ సాంకేతిక విజయాలను ప్రస్తావిస్తూ చంద్రయాన్- 3 ల్యాండింగ్ విజయాన్ని ఉదాహరణగా చూపించారు. ఆమిషన్ భారత్ ఆవిష్కరణ శక్తి, అమలు సామర్థ్యం, పారిశ్రామిక నైపుణ్యాన్ని ప్రపంచానికి చాటిందని అన్నారు.కృత్రిమ మేధస్సు,వాతావరణ మార్పు వంటి కీలకరంగాల్లో భారత్-ఫ్రాన్స్ మధ్య నిజమైనభాగస్వామ్యం ఉందనిఆయన పేర్కొన్నారు. పౌర అణుశక్తి రంగంలో, ముఖ్యంగా చిన్న మాడ్యులర్ అణురియాక్టర్ల విషయంలో సహకారాన్ని మరింతవిస్తరించే అవకాశం ఉందని చెప్పారు.



## ఇరాన్ యురేనియం నిల్వలు తాకటం పెద్ద సవాలే!

**- సొరంగాల కూల్చివేత, అడుగడుగునా మందుపాతరలు**

తమ దేశంలో దాచిపెట్టిన శుద్ధి చేసిన యురేనియంపై అమెరికా చెయ్యి వేయకుండా ఇరాన్ అత్యంత ప్రమాదకర ఉచ్చు పరిచింది. డీల్ కుదిరిన తర్వాత ఆ యురేనియం నిర్వీర్యంచేస్తామంటూ ఓ పక్క ట్రంప్ చెబుతుండగా..మరోవైపు ఎవరూ ఆ యురేనియం దరిదాపుల్లోకి కూడా వెళ్లకుండా ఇరాన్ అడుగు కో గండం చొప్పున సిద్ధంచేసింది.ఇరాన్ అనుమతించినా.. అమెరికా సైన్యానికి అక్కడికి వెళ్లడం ప్రాణాంతకమే.

శుద్ధి చేసిన యురేనియం అమెరికా దళాల చేతిలో పడకుండా ఇటీవల కాలంలో ఇరాన్ రహస్య ఆపరేషన్ చేపట్టింది. అమెరికాతో చర్చలు సఫలమై.. శుద్ధి చేసిన యురేనియాన్ని ఒక చోటకు చేర్చి ధ్వంసం చేయాల్సిన బాధ్యత ఇరాన్‌పై పడే అవకాశం కూడా ఉంది. దీంతో అలాంటి పరిస్థితుల్లో తమ దళాలు కూడా దాని వద్దకు చేరలేనంత కఠినంగా ఆ యురేనియం నిల్వల వద్ద ఏర్పాట్లు చేసింది. చాలా చోట్ల సొరంగాలను కూల్చేయడంతో పాటు, వాటి ముఖద్వారాల వద్ద మందుపాతరలు ఇతరపేలుడు పదార్థాలతో ఉచ్చులు ఏర్పాటు చేసింది. ఇప్పుడు ఆ యురేనియం వెలికి తీయాలంటే. భారీ యంత్రాలు, డీమైనింగ్ ఆపరేషన్ చేపట్టాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో ఒప్పందం ప్రకారం యురేనియం అప్పజెప్పాల్సిన పరిస్థితుల్లో ఇరాన్ కూడా చేతులెత్తేసే అవకాశం ఉన్నట్లు అమెరికా అనుమానిస్తోంది. శుద్ధి చేసిన యురేనియంలో అత్యధిక భాగం ఇస్ఫహాన్‌లోనే ఉండగా.. కొద్దోగొప్పో ఇతర ప్రాంతాల్లో ఉండొచ్చని నిపుణులు భావిస్తున్నారు.

### కమాండో ఆపరేషన్.. చివరి నిమిషంలో వద్దన్న ట్రంప్

యురేనియం స్వాధీనం చేసుకోవడం కోసం అమెరికా గత మే నెలలో కమాండో ఆపరేషన్‌కు సన్నాహాలు చేసింది. అమెరికా జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ చైర్మన్ జనరల్ డాన్ కెయిన్ దీనిని హడావుడిగా సమీక్షించారు. నాడు ఆయన నాటో అధికారులతో సమావేశం నుంచి అర్ధాంతరంగా ఫ్లోరిడాలోని టంపాకు చేరుకొన్నారు. అప్పట్లో ఈ కమాండో ఆపరేషన్ ప్లాన్‌ను అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు వివరించారు. కానీ, ఇరాన్ నుంచి ఎదురయ్యే ప్రతిఘటనను దృష్టిలో పెట్టుకొని నాడు ట్రంప్ ఈఆపరేషన్‌కు అడ్డు చెప్పారు. దీనిలో అమెరికా భారీగా ప్రాణనష్టం చవిచూడాల్సి ఉంటుందనే భయం ఆయనలో ఉంది.

## ప్రాణాలు తీసిన బంగీ జంప్

సాహస యాత్ర ఆ యువతికి అంతిమ యాత్రగా మారింది. బంగీ జంప్ నిర్వాహకుల నిర్లక్ష్యం కారణంగా 21 ఏళ్ల యువతి ప్రాణాలు కోల్పోయిన ఘటన బ్రెజిల్‌లోని లైమీరాలో శనివారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. గ్రేటర్ సావో పాలోకు చెందిన మరియా ఎడువార్డా రోడ్రిగ్స్ డి ఫ్రీటాస్ (21) అడ్వెంచర్ గేమ్స్‌లో పాల్గొనడానికి శనివారం స్నేహితులతో కలిసి లైమీరా ప్రాంతానికి వెళ్లింది. బంగీ జంప్ చేయడానికి వంతెన వద్దకు వెళ్లిన యువతిని కిందకు వదిలేయడానికి ముందు అక్కడి సిబ్బంది ఆమె కాళ్లకు తాడును కట్టడం మర్చిపోయారు. ఆ విషయం గమనించుకోకుండా వారు మరియాను 40మీటర్ల ఎత్తైన వంతెన నుంచి కిందకు తోశారు. దీంతో కింద పడిన యువతి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. భద్రతా తాడును కట్టకుండా సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే ఆమె మరణించినట్లు జరిగినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందన్నారు. ఈ ఘటనకు బాధ్యులైన ఆరుగురు సిబ్బందిని అరెస్ట్ చేసినట్లు పోలీసులు వెల్లడించారు. దర్యాప్తు కొనసాగుతోందన్నారు.



## అమెరికాతో ఒప్పందం..
# ఇరాన్‌లో నిరసనలు



అమెరికాతో శాంతి ఒప్పందంపై ఇరాన్‌లో తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఇరాన్‌లోని అతివాదులు నిరసన బాట పట్టారు. ఇరాన్ విదేశాంగ శాఖ మంత్రి అరాగ్చీ, పార్లమెంటు స్పీకర్ మొహమ్మద్ ఘాలిబఫ్‌కు వ్యతిరేకంగా నిరసనలకు తెరతీశారు.

ప్రస్తుతం ప్రపంచ దేశాలు దృష్టంతా ఇరాన్-అమెరికా మధ్య కుదరబోయే శాంతి ఒప్పందంపైనే ఉంది. ఈ నేపథ్యంలో ఇరాన్‌లోని అతివాద వర్గం మాత్రం చర్చలను పూర్తి స్థాయిలో వ్యతిరేకిస్తున్నారు. ఈ ప్రతిపాదిత ఒప్పందం వల్ల హర్మూజ్ జలసంధిపై టెహ్రాన్ నియంత్రణ, ప్రభావం తగ్గుతుందని వాదిస్తున్నారు. ఈ మేరకు ఇరాన్‌లోని అతివాద గ్రూపులకు చెందిన మద్దతుదారులు రాజధాని టెహ్రాన్‌తో పాటు మషహాద్లోని విదేశాంగ మంత్రిత్వ శాఖ కార్యాలయం వెలుపల భారీ నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. అబ్బాస్ అరాగ్చీ నశించాలి అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ చేపట్టారు.

విదేశాంగ మంత్రిత్వ శాఖకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. "గౌరవం లేని, రాజీపడే అరాగ్చీ నశించాలి, అరాగ్చీ, సిగ్గు తెచ్చుకో... లొంగిపోవడం ఆపు, దేశద్రోహి, చొరబాటుదారుడైన అరాగ్చీ నశించాలి" అంటూ తీవ్ర పదజాలంతో అరాగ్చీపై మండిపడ్డారు. ప్రస్తుతం జరిగే ఏ ఒప్పందమైనా ఇరాన్ సుప్రీం లీడర్ మోజాబా ఖమేనీ పూర్తి అంగీకారం లేకుండా జరగదని స్పష్టం చేశారు.

అయితే ఈ నిరసనల నేపథ్యంలో అరాగ్చీ స్పందించారు. హర్మూజ్ అనేది ఇరాన్ ప్రధాన రక్షణ ఆయుధాలలో ఒకటని ఆయన స్పష్టం చేశారు. ఈ రాబోయే ఒప్పందం వల్ల ఇరాన్ రేవులపై అమెరికా విధించిన నౌకాదళ దిగ్బంధం తొలగిపోతుందని పేర్కొన్నారు.

కాగా అణు ఒప్పందం విషయంలోనూ ఇరాన్లోని అతివాదులు భిన్న స్వరాలు వినిపిస్తున్నారు. ఇరాన్ మరింత దూకుడుగా అణు విధానాన్ని అవలంబించాలని 'అణు వ్యాప్తి నిరోధక ఒప్పందం' నుండి ఇరాన్ వైదొలగాలని, నేరుగా అణుబాంబు తయారీ వైపు అడుగులు వేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఒమన్ తీరంలో నిలిచిన భారత నౌక

**- సిబ్బంది సురక్షితంగా తరలింపు**

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు నెలకొన్న వేళ.. ఒమన్ తీరంలో భారత్ జెండాతో ప్రయాణిస్తున్న ఓ నౌక నిలిచిపోగా అందులోని 14 మంది సిబ్బందిని సురక్షితంగా తరలించారు. ఇంజిన్ వైఫల్యమే దీనికి కారణమని మస్కట్లోని భారత రాయబార కార్యాలయం వెల్లడించింది. ఎంఎస్వీ విరాట్- 1 అనే ఈ నౌకలో భారత్‌కు చెందిన 14 మంది సిబ్బంది ఉన్నారని, వారిని సురక్షితంగా తరలించినట్లు తెలిపింది. ఇంజిన్ వైఫల్యం కారణంగా నౌక నిలిచిపోయింది. దీంతో అందులోని సిబ్బంది లైఫ్ రాఫ్ట్‌లోకి మారారు. ఈ క్రమంలోనే ఒమన్ అధికారుల సమన్వయంతో సమీపంలోని నౌకల ద్వారా వారి తరలింపు చర్యలు కొనసాగుతున్నాయని భారత రాయబార కార్యాలయం 'ఎక్స్' వేదికగా వెల్లడించింది.

ఒమన్ తీర ప్రాంతానికి సమీపంలో ఓ చమురు ట్యాంకర్లో విధులు నిర్వహిస్తున్న భారతీయ నావికుడు నిశాంత్ ఉర్తనాథన్ అనారోగ్య కారణాలతో మృతి చెందిన ఘటనపైనా రాయబార కార్యాలయం స్పందించింది. "నిశాంత్ కుటుంబ సభ్యులు, ఆ నౌక సిబ్బంది, సంబంధిత అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాం. ఆయన భౌతికకాయాన్ని వీలైనంత త్వరగా నౌక నుంచి దించి, స్వదేశానికి తరలించేందుకు అవసరమైన ఏర్పాట్లు జరుగుతున్నాయి" అని పేర్కొంది.



# మన ధీరజ్ 'బంగారం'!

## ఆర్చరీ వరల్డ్‌కప్‌లో భారత్‌కు రెండు గోల్డ్‌మెడల్స్

- రికర్వ్ సింగిల్స్‌లో ధీరజ్ బొమ్మదేవరకు స్వర్ణ పతకం
- రికర్వ్ మిక్స్‌డ్ ఈవెంట్‌లో ఒలింపిక్ చాంపియన్స్‌పై ధీరజ్, కుంకుమ్ జోడీ ఘన విజయం



ఆర్చరీ ప్రపంచకప్‌లో తెలుగు తేజం ధీరజ్ బొమ్మదేవర చరిత్ర సృష్టించాడు. టర్కీలోని అంటాల్యాలో జరుగుతున్న ఆర్చరీ వరల్డ్‌కప్ 2026లో ధీరజ్ అద్భుత ప్రదర్శనతో భారత్ ఆదివారం ఒకేరోజు రెండు స్వర్ణపతకాలు సాధించింది. ఆర్చరీ ప్రపంచ కప్ స్టేజ్ -3 రికర్వ్ సింగిల్స్‌లో స్వర్ణం సాధించిన ధీరజ్, రికర్వ్ మిక్స్‌డ్ టీమ్ విభాగంలోనూ స్వర్ణంతో మెరిశాడు.

సింగిల్స్ ఫైనల్‌లో దక్షిణ కొరియాకు చెందిన లీ వూ సియోక్ ను 7-3 తేడాతో ఓడించి ధీరజ్ స్వర్ణం సాధించారు. లీ వూ సియోక్ పారిస్ ఒలింపిక్స్ కాంస్య పతక విజేత కావటం గమనార్హం.

అదే విధంగా ఆర్చరీ ప్రపంచ కప్ స్టేజ్ -3 రికర్వ్ మిక్స్‌డ్ టీమ్ విభాగంలోనూ భారత్ స్వర్ణం గెలుచుకుంది. ఫైనల్లో ఒలింపిక్ చాంపియన్స్ దక్షిణ కొరియాను భారత ఆర్చర్లు ధీరజ్ బొమ్మదేవర, కుంకుమ్ మొహోద్ జోడీ ఓడించింది. ఓహ్ యే-జిన్, కిమ్ జె-డివోక్‌పై 5-1 తేడాతో అద్భుత విజయం సాధించింది. తొలి రెండు రౌండ్లలో 37-36, 37-36తో భారత్ ఆధిపత్యం సాధించింది. ఇక మూడో రౌండ్ పోటాపోటీగా జరగగా.. 39-39తో ఇరు జట్లూ సమంగా నిలిచాయి. దీంతో భారత్ విజేతగా అవతరించింది. మిక్స్‌డ్ ఈవెంట్లో ధీరజ్, కుంకుమ్ జంటకు ఇదే తొలి వరల్డ్ కప్ గోల్డ్ మెడల్ కావడం గమనార్హం. ఇక నాలుగేళ్ల తర్వాత భారత్ వరల్డ్ కప్ స్టేజ్ -3 రికర్వ్ మిక్స్‌డ్ టీమ్ విభాగంలో బంగారు పతకం సాధించింది.



# నెదర్లాండ్స్‌పై బంగ్లాదేశ్ గెలుపు

## మహిళల టీ20 ప్రపంచకప్



మహిళల టీ20 ప్రపంచ కప్- 2026లో భాగంగా గ్రూప్-ఏలో నెదర్లాండ్స్‌పై బంగ్లాదేశ్ 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఎడ్జ్‌బాస్టన్‌లో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన నెదర్లాండ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 139 పరుగులు చేసింది. కెప్టెన్ బాబెట్ డి లీడ్ (50; 45 బంతుల్లో 5 ఫోర్లు) రాణించింది. హెదర్ సీగర్స్ (16), రోబిన్ రిజ్కే (13), ఐరిస్ జ్విల్లింగ్ (13) పరుగులు చేశారు. బంగ్లా బౌలర్లలో మారుఫా అక్తర్ 2, ఫరిహా త్రిష్ణ, షంజిదా అక్తర్ మేఘా, రబేయా ఖాన్, రితు మోని ఒక్కో వికెట్ పడగొట్టారు.

139 పరుగుల లక్ష్యాన్ని బంగ్లాదేశ్ 19.1 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి పూర్తి చేసింది. ఓపెనర్లు జువైరియా ఫెర్దౌస్ (50; 33 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్సులు), దిలారా అక్తర్ (26) శుభారంభం అందించారు. ఈ జోడీ తొలి వికెట్‌కు 67 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పింది. అయితే, స్వల్ప వ్యవధిలో బంగ్లాదేశ్ నాలుగు వికెట్లు కోల్పోయింది. కరోలిన్ వరుస బంతుల్లో జువైరియా, నిగర్ సుల్తానా (0)ను వెనక్కి పంపింది. కాసేపటికే దిలారా అక్తర్, శోభనా మోస్తరీ పెవిలియన్ చేరారు. ఈ దశలో షార్మిన్ అక్తర్ (37 నాటౌట్), షోర్నా అక్తర్ (18 నాటౌట్) మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడి జట్టును విజయతీరాలకు చేర్చారు.

# పాక్‌ను చుట్టేసిన దీప్తి

## - మహిళల టీ20 ప్రపంచకప్‌లో భారత్ ఘన విజయం

ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్ 2026లో భారత్ శుభారంభం చేసింది. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై భారత మహిళల జట్టు ఘన విజయం సాధించింది. ఇంగ్లాండ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ వేదికగా ఆదివారం జరిగిన మ్యాచ్‌లో పాకిస్థాన్‌ను 64 పరుగుల భారీ తేడాతో భారత్ చిత్తు చేసింది. భారత స్పిన్నర్ల ధాటికి పాకిస్థాన్ బ్యాటర్లు చేతులెత్తేశారు.

తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 170 పరుగులు చేసింది. స్మృతి మంధాన (68; 44 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్సులు) మెరుపు ఇన్నింగ్స్ ఆడింది. కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ (36; 35 బంతుల్లో) రాణించింది. చివర్లో రిచా ఘోష్ (34, 17 బంతుల్లో) దూకుడుగా ఆడింది. మిగతా బ్యాటర్లలో దీప్తి శర్మ 12 (నాటౌట్), షఫాలీ వర్మ 6, జెమీమా రోడ్రిగ్స్ 1, భారతి ఫుల్మాలి 1, శ్రేయాంక పాటిల్ 1 (నాటౌట్) పరుగు చేశారు.

పాక్ బౌలర్లలో కెప్టెన్ ఫాతిమా సనా, సదియా ఇక్బల్ తలో 2 వికెట్లు తీయగా.. తస్మియా రుబాబ్, రమీన్ షమీమ్ చెరో వికెట్ పడగొట్టారు.

171 పరుగుల లక్ష్యఛేదనలో దీప్తి శర్మ (5/10) స్పిన్ మాయాజాలంతో పాకిస్థాన్ 106 పరుగులకు పరిమితమైంది. ఓపెనర్ మునీబా అలీ (41; 35 బంతుల్లో 5 ఫోర్లు) టాప్ స్కోరర్. గుల్ ఫెరోజా 12, అయేషా జాఫర్ 12, అలియా రియాజ్ 12 పరుగులు చేశారు. శ్రీ చరణి 3, షెఫాలి వర్మ ఒక వికెట్ పడగొట్టారు.



# న్యూజిలాండ్‌కు వెస్టిండీస్ షాక్

## మహిళల టీ20 ప్రపంచకప్

మహిళల టీ20 ప్రపంచకప్-2026లో న్యూజిలాండ్‌కు వెస్టిండీస్ ఊహించని షాకిచ్చింది. శనివారం సౌతాంప్టన్ వేదికగా జరిగిన గ్రూప్-బి మ్యాచ్‌లో న్యూజిలాండ్‌పై 7వికెట్ల తేడాతో కరేబియన్ జట్టు ఘన విజయం సాధించింది. గత ప్రపంచకప్ సెమీఫైనల్ ఓటమికి విండీస్ ఈ విజయంతో ప్రతీకారం తీర్చుకున్నట్లయింది.

ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 162 పరుగులు చేసింది. ఓపెనర్ ప్లిమ్మర్ (8), కెప్టెన్ అమేలియా(5) ఆరంభంలోనే ఔటైనప్పటికి, బ్రూక్ హాలిడే(40), ఇసాబెల్లా గేజ్(39),మ్యాడీ గ్రీన్(35) అద్భుత ఇన్నింగ్స్ ఆడారు. విండీస్ బౌలర్లలో ఆలియా అల్లెన్ 4 వికెట్లతో సత్తాచాటింది.

అనంతరం 163 పరుగుల లక్ష్యాన్ని వెస్టిండీస్ 19.5 ఓవర్లలో కేవలం 3వికెట్లు మాత్రమే కోల్పోయి చేధించింది. ఈ విజయంలో వికెట్ కీపర్ బ్యాటర్ షెమైన్ కాంప్‌బెల్‌దే కీలక పాత్ర. కాంప్‌బెల్ కేవలం 62బంతుల్లో 90పరుగులు చేసి తనజట్టును గెలిపించింది.

ఆమె టీ20 కెరీర్ లో ఇదే అత్యధిక వ్యక్తిగత స్కోర్ కావడం గమనార్హం. న్యూజిలాండ్ బౌలర్లలో జెస్ కెర్ 4 ఓవర్లలో 17 పరుగులిచ్చి 2 వికెట్లు తీసింది. కాగా ఇది మహిళల టీ20 ప్రపంచకప్ చరిత్రలోనే ఇది రెండవ అత్యధిక విజయవంతమైన రన్ ఛేజ్ కావడం విశేషం.



# బ్రెజిల్‌ను నిలువరించిన మొరాకో

## - 1-1తో మ్యాచ్ డ్రా



ఫిఫా ప్రపంచకప్ టైటిల్ ఫేవరెట్లలో ఒకటైన బ్రెజిల్‌ను మొరాకో నిలువరించింది. గత ఫిఫా ప్రపంచకప్‌లో సంచలన ప్రదర్శనతో సెమీస్ చేరిన ఆఫ్రికా జట్టైన మొరాకో బ్రెజిల్‌తో మ్యాచ్‌ను డ్రా చేసుకుంది. గ్రూప్-సిలో భాగంగా జరిగిన మ్యాచ్‌లో ఇరు జట్లు ఎంత పోరాడినప్పటికీ చెరో గోల్ మాత్రమే సాధించాయి. దీంతో మ్యాచ్ డ్రాగా ముగిసింది. మ్యాచ్ ప్రారంభమైన 21 నిమిషానికే మొరాకో ఆటగాడు ఇస్మాయిల్ సైబారి గోల్ కొట్టి ఆ దేశ అభిమానులను ఆనందంలో ముంచెత్తాడు. అయితే 32 నిమిషంలో బ్రెజిల్ ఆటగాడు వినీసియస్ జూనియర్ అద్భుత రీతిలో గోల్ కొట్టడంతో ఇరు జట్లు 1-1తో సమం అయ్యాయి. అనంతరం గోల్ కోసం ఇరు జట్ల ప్లేయర్లు హోరీహోరీగా పోటీపడ్డప్పటికీ సఫలం కాలేకపోయారు. ముఖ్యంగా తొలి అర్ధభాగంలో మొరాకో జట్టు ఆధిపత్యం చెలాయించింది. పదేపదే బ్రెజిల్ గోల్పోస్ట్ వైపునకు దూసుకొచ్చింది.

ఈ మ్యాచ్లో బంతి 54 శాతం బ్రెజిల్ నియంత్రణలోనే ఉన్నప్పటికీ అందివచ్చిన అవకాశాలను ఆ జట్టు వినియోగించుకోలేకపోయింది. ఇక లక్ష్యం దిశగా బ్రెజిల్ ఆటగాళ్లు 5 సార్లు, మొరాకో ప్లేయర్లు 4 సార్లు షాట్స్ కొట్టారు. బ్రెజిల్‌కు 6 కార్నర్స్ లభించినప్పటికీ ఉపయోగించుకోలేకపోయింది. ఈ మ్యాచ్ డ్రా కావడం బ్రెజిలు పెద్ద షాక్‌గానే చెప్పవచ్చు. ఎందుకంటే 1934 నుంచి జరిగిన సాకర్ ప్రపంచకప్ ఆరంభమ్యాచలన్నింటిలోనూ ఆ జట్టు విజయం సాధించటం గమనార్హం. మొత్తం 17 సార్లు తన తొలి మ్యాచ్‌లో బ్రెజిల్‌జట్టు విజయం సాధించింది. మరోవైపు ఈ మ్యాచ్‌లో బ్రెజిల్ స్టార్ ప్లేయర్ నెయ్మార్ లేకపోవడం కూడా ఆ జట్టు బలాన్ని దెబ్బతీసినట్లయింది.

# మాట నిలబెట్టుకున్న విజయ్ దేవరకొండ

**- 180 మంది విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్‌లు**



హీరో విజయ్ దేవరకొండ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. సొంతూరిపై ఉన్న మమకారాన్ని చేతల్లో చూపించారు. ఇటీవల సతీమణి రష్మికతో కలిసి స్వగ్రామం నాగర్‌కర్నూల్ జిల్లా తుమ్మన్‌పేటలో సొంత ఇంటిలోకి గృహప్రవేశం చేశారు. ఈ సందర్భంగా ప్రతిభ గల విద్యార్థులకు ఆర్థిక సాయం చేస్తానని ఆయన ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ హామీని ఆయన తాజాగా నెరవేర్చారు. తాను ఇచ్చిన మాట ప్రకారం 9,10 తరగతుల విద్యార్థులకు స్కాలర్షిప్ అందజేశారు. తన స్వగ్రామంలోని జడ్పీహెచ్ఎస్ తుమ్మన్పేట పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థులు బి. హేమలత (1వ ర్యాంక్), పి.ప్రణీత (2వ ర్యాంక్) ఎంపికయ్యారు. అలాగే 10వ తరగతిలో కె. గణేష్ (1వ ర్యాంక్), బి. అనిల్ (2వ ర్యాంక్) ఈ స్కాలర్షిప్‌నకు అర్హత సాధించారు

తాజాగా ది దేవరకొండ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2026 విద్యా సంవత్సరంలో అచ్చంపేట డివిజన్ లోని విద్యార్థుల మెరిట్ స్కాలర్షిప్ అవార్డ్స్ పేరిట ఎంపికైన జాబితాను విడుదల చేశారు. ఈ లిస్ట్‌లో మొత్తం 45 ప్రభుత్వ, ఆశ్రమ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉన్నారు. ఈ పాఠశాలల్లో 9, 10వ తరగతుల్లో అత్యుత్తమ మార్కులు సాధించి ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన వారికి స్కాలర్ షిప్స్ అందజేయనున్నారు. ఈ ఉపకార వేతనాలతో దాదాపు 180 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరనుంది.

హీరో విజయ్ దేవరకొండ తమ సొంత గ్రామానికి చేస్తున్న సేవపై గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు. సొంతూరిపై తనకున్న ప్రేమను చాటుకున్నారని కొనియాడుతున్నారు. ఇక సినిమాల విషయానికొస్తే విజయ్ దేవరకొండ ప్రస్తుతం రణబాలి చిత్రంలో నటిస్తున్నారు. రాయల సీమ నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీకి రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలో విజయ్ సరసన రష్మిక మందాన హీరోయిన్‌గా నటిస్తోంది.

మనం డైరెక్టర్‌తో కొత్త సినిమా?

తాజాగా విజయ్ దేవరకొండకు సంబంధించిన ఓ క్రేజీ టాక్ వినిపిస్తోంది. మనం డైరెక్టర్ విజయ్ కుమార్‌తో ఒక ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ చిత్రాన్ని పాన్ ఇండియా రేంజ్‌లో ప్లాన్ చేస్తున్నారని సమాచారం. ఈ సినిమాను మడాక్ ఫిల్మ్స్ నిర్మించనుందని తెలుస్తోంది. అయితే దీనిపై అధికారిక ప్రకటన ఇంకా రావాల్సి ఉంది. ఒకవేళ ఇదే నిజమైతే అరుదైన కాంబోగా నిలవనుంది. కాగా.. విక్రమ్ కుమార్ తెలుగులో 24, మనం, ఇష్క్, థ్యాంక్ యూ, హలో, గ్యాంగ్ లీడర్ లాంటి సినిమాలను తెరకెక్కించారు.

# ‘పెద్ది’ అందరికీ నచ్చింది: బుచ్చిబాబు



మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్ హీరోగా తన దర్శకత్వంలో వచ్చిన ‘పెద్ది’ సినిమా అందరికీ నచ్చిందని, ఏదో కొద్దిమంది మాత్రం వంకలు వెదికే ప్రయత్నం చేశారని దర్శకుడు సానా బుచ్చిబాబు అన్నారు. ఎక్కడ పెళ్లి కానీ ఇతర సంబరం కానీ జరిగినా ఎవడో ఒకడు వచ్చి, ‘ఇది బాగోలేదు.. అది బాగోలేదు’ అని అంటాడు. అవన్నీ చిన్న చిన్న విషయాలు. నాది ‘పెద్ది’ తరహాలో పోరాడే పాత్ర” అన్నారు దర్శకుడు బుచ్చిబాబు. రామ్ చరణ్ కథానాయకుడిగా ఆయన దర్శకత్వంలో రూపొందిన స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా ‘పెద్ది” ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకుంది. అదే సమయంలో కథానాయిక జాన్వీకపూర్ పాత్ర చిత్రీకరణపైనా విమర్శలు వెల్లువెత్తాయి. దీంతో బుచ్చిబాబు క్షమాపణ కూడా చెప్పారు. ఈ క్రమంలో ఆదివారం చిత్ర బృందం విజయోత్సవ కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా బుచ్చిబాబు మాట్లాడారు.

“పెద్ది’లో కొత్తగా కలిపే కొన్ని సన్నివేశాలు బుధవారం నుంచి థియేటర్లలో ప్రదర్శితమవుతాయి.. కథానాయిక జాన్వీకపూర్‌తో పాటు, జగపతిబాబుకు సంబంధించిన సన్నివేశాలు యాడ్ చేస్తున్నాం. ఈ సినిమా చూసిన వారందరూ మెచ్చుకుంటున్నారు. నాలుగైదు శాతం మంది మాత్రమే అసలు కథ కాకుండా వేర్వేరు అంశాలు మాట్లాడారు. 95శాతం మంది సినిమాలోని క్రీడా స్ఫూర్తిని, చరణ్ నటనను ప్రశంసించారు. ఏ థియేటర్‌కు వెళ్లినా అలాంటి స్పందనే ఉందన్నారు.

**క్షమాపణ చెప్పడం నాకు నచ్చలేదు: అనంత్ శ్రీరామ్**

జాన్వీ పాత్ర చిత్రీకరణపై వచ్చిన విమర్శకులకు దర్శకుడు బుచ్చిబాబు క్షమాపణలు చెప్పడం తన నచ్చలేదని సినీ గేయ రచయిత అనంత్ శ్రీరామ్ అన్నారు. “ఒక పాత్రను ఎలా తీయాలి? అది ఏ విధంగా ఉంటుందనేది దర్శకుడి ఊహ. ఇంగ్లీష్ బాగా వచ్చి, పీహెచ్‌డీ పట్టభద్రులైన వారు మాట్లాడిందే నిజమని ఇప్పటికీ చాలా మంది అనుకుంటున్నారు. ముఖ్యంగా సోషల్మీడియాలో బాగా మాట్లాడేవాళ్ల అభిప్రాయాలను ఇతరులపై రుద్దడంతో వారంతా ప్రభావితమయ్యారు. దర్శకుడికి ఈ మాత్రం స్వేచ్ఛ ఇవ్వకపోతే ఎలా? ఇలాగే విమర్శించుకుంటూ వెళ్తే దర్శకుల సృజనాత్మకతను తొక్కేసినట్లే. కొందరి మనోభావాలు దెబ్బతిన్నాయని ప్రజాస్వామ్యబద్ధంగా బుచ్చిబాబు క్షమాపణ చెప్పి ఉండొచ్చు. నాకైతే నచ్చలేదు. ఇలాగే చేస్తుంటే, భవిష్యత్లో డాక్యుమెంటరీలు తప్ప, కమర్షియల్ సినిమాలు రావు. ఐటమ్ సాంగును ఐటమ్ సాంగ్ గానే స్వీకరించాలి. అదొక స్పెషల్ ఐటెం టేస్ట్ చేసినట్లన్నారు. మరోవైపు ఆదివారం నుంచి ఈ మూవీ టికెట్ ధరలు తగ్గాయి. దీంతో రెవెన్యూ మరింత బాగుందని చిత్ర బృందం తెలిపింది.

# పారితోషికం రెట్టింపు చేసిన త్రిష?



సీనియర్ హీరోయిన్ త్రిష ఇపుడు తన పారితోషికాన్ని ఆమాంతం పెంచినట్టు కోలీవుడ్‌లో వార్తలు వస్తున్నాయి. ఇటీవలి కాలంలో ఆమె నటించిన చిత్రాలన్నీ వరుసగా విజయం సాధిస్తున్నాయి. తాజాగా త్రిష... హీరో సూర్య సరసన నటించిన ‘కరుప్పు’ (తెలుగులో వీరభద్రుడు) చిత్రం బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచింది.

ఈ నేపథ్యంలో పాన్ ఇండియా స్థాయిలో రూపొందనున్న ఓ కొత్త చిత్రంలో హీరోయిన్‌గా త్రిషను సంప్రదించగా రూ. 10 కోట్ల నుంచి రూ. 12 కోట్ల పారితోషికం ఇవ్వాలని అడిగినట్టు కోలీవుడ్‌లో ప్రచారం సాగుతోంది. ప్రస్తుతం త్రిష మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న ‘విశ్వంభర’ లో నటించారు. ఈ సినిమా కోసం ఆమె రూ. 6 కోట్లు మాత్రమే తీసుకోగా, ఇపుడు రెట్టింపు రెమ్యునరేషన్ డిమాండ్ చేయడంతో మేకర్స్ షాక్‌కు గురైనట్టు సమాచారం. అయితే, ఆ చిత్రంలోని పాత్రకు త్రిషను ఎంపిక చేయాలన్న పట్టుదలతో ఉన్న మేకర్స్... పారితోషికంపై చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది.

# కృతి సనన్ తీరుపై ప్రశంసలు

**- ‘కాక్‌టెయిల్ 2’ ప్రచారంలో తొక్కిసలాట**



హోమి అడజానియా దర్శకత్వంలో బాలీవుడ్‌నటుడు షాహిద్‌కపూర్, రష్మిక మందాన, కృతి సనన్ నటిస్తున్న చిత్రం ‘కాక్‌టెయిల్ 2’. మడాక్ ఫిల్మ్స్ నిర్మిస్తున్న ఈసినిమా జూన్ 19న థియేటర్ల లోకి రాబోతుంది. సినిమా ప్రచారాల్లో భాగంగా పుణెలో జరిగిన ఒక సంఘటన తాజాగా నెట్టింటవైరల్ అయింది. చిత్ర ప్రచారయాత్రలోభాగంగా ముగ్గురు ప్రధాననటీనటులు శనివారం పుణెలోని ఓమాల్‌ను సందర్శించారు. వారినిచూసేందుకు అభిమానులు బారికేడ్లను దాటిరావడంతో తొక్కిసలాట వాతావరణంనెలకొంది. దీంతో నిర్వాహకులు కార్యక్రమాన్నికొద్దిసేపు నిలిపేశారు. ఈగందరగోళంలో షాహిద్ అసహనానికి గురయ్యారు. భద్రతా సిబ్బంది వారిని బయటకు తీసుకెళ్తుండగా.. మరో వైపు కృతిమాత్రం రష్మికను అభిమానుల తాకిడి నుంచి తప్పించారు. ఆదృశ్యాలు ఇన్‌స్టాగ్రాంలో వైరల్ అయ్యాయి. దీంతో నెటిజన్లు కృతిపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఆమె రష్మికను సోదరిలా కాపాడిందంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. మరో వైపు, ఈ ఘటనపై పలువురు నెటిజన్లు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇది నటీమణులకు భయానక అనుభవమని.. ప్రాంగణంలో నిర్వహణ లోపాలు, అభిమానుల తీరు బాగోలేదంటూ పోస్టులు పెట్టారు.

# నేరుగా ఓటీటీలోకి ‘ఇక్కా’

నేరుగా ఓటీటీకి వచ్చేందుకు మరో సినిమా సిద్ధమవుతోంది. సన్నీ డియోల్, అక్షయ్ ఖన్నా ప్రధాన పాత్రల్లో నటించిన మూవీ ‘ఇక్కా’. ఈ చిత్రాన్ని సస్పెన్స్ కోర్ట్ డ్రామాగా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఈ సినిమాను నేరుగా ఓటీటీలోనే స్ట్రీమింగ్ చేయనున్నారు. తాజాగా ఈ మూవీ స్ట్రీమింగ్ డేట్‌ను నిర్మాతలు ఖరారుచేశారు. జూలై 10 నుంచి నెట్‌ఫ్లిక్స్ వేదికగా ఈ చిత్రాన్ని స్ట్రీమింగ్ చేయనున్నట్లు ప్రకటించారు. ఈ సినిమాలో ఇద్దరు దిగ్గజ నటులు సన్నీ డియోల్, అక్షయ్ ఖన్నా నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఫుల్ సస్పెన్స్ అండ్ ఎమోషనల్ కోర్టు రూమ్ డ్రామాగా తెరకెక్కించారు. ఈ చిత్రంలో సన్నీ డియోల్ పవర్ఫుల్ లాయర్ పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమాకు సిద్ధార్థ్ మల్హోత్రా దర్శకత్వం వహించారు.



# ఏఐడీఎంకేకి నటి గౌతమి రాజీనామా

తమిళనాడులో ‘ఆల్ ఇండియా అన్నా ద్రవిడ మున్నేట్ర కజగం (ఏఐడీఎంకే)’ పార్టీకి సీనియర్ నటి గౌతమి రాజీనామా చేశారు. గౌతమి తెలుగు ప్రేక్షకులకూ పరిచయమే. రీసెంట్‌గా ఆమె పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా, డైరెక్టర్ హరీష్ శంకర్ తెరకెక్కించిన ‘ఉస్తాద్ భగత్ సింగ్’ చిత్రంలో ఓ కీలక పాత్రలో కనిపించిన విషయం తెలిసిందే. ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా పేరు తెచ్చుకున్న గౌతమి.. ప్రస్తుతం మంచి పాత్ర అనిపిస్తే మాత్రం క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా కనిపించడానికి వెనుకాడటం లేదు. ఇక సినిమాల సంగతి ఇలా ఉంటే.. రాజకీయాల్లోనూ ఆమె మంచి గుర్తింపును పొందిన ఆమె హటాత్తుగా ఏఐడీఎంకేకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. పార్టీ సభ్యత్వంతో పాటు తనకు అప్పగించిన పదవికీ రిజైన్ చేసినట్లు వెల్లడించారు. ఈ మేరకు పార్టీ ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి కె.పళనిస్వామికి తన రాజీనామా లేఖను పంపారు. రాష్ట్రంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, పార్టీ అంతర్గత పరిణామాల నేపథ్యంలో ఈనిర్ణయం తీసుకున్నట్లు గౌతమి పేర్కొన్నారు. పార్టీ అభివృద్ధి కోసం తాను చేసిన కృషిని గుర్తు చేసుకున్న ఆమె.. భవిష్యత్తులో ప్రజాసేవ పట్ల నిబద్ధతను కొనసాగిస్తానన్నారు. అయితే.. రాజీనామాకు దారితీసిన కారణాలను మాత్రం ఆమె వెల్లడించలేదు.

